
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి: 34 సంచిక : 45 విశాఖపట్నం, 23 నవంబరు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## నేడు ఇండియా, ఆస్ట్రేలియా
## టీ-20 ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డాక్టర్ వైఎస్సార్ క్రికెట్ స్టేడియం పీఎం పాలెం విశాఖపట్నం నందు జరుగనున్న ఇండియా, ఆస్ట్రేలియా టీ-20 ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ప్రజల సౌకర్యం కోసం ఈ క్రింది సూచనలను విశాఖపట్నం ట్రాఫిక్ పోలీసు వారు ఇవ్వడం జరిగినది.

మ్యాచ్ రాత్రి 7 గంటల నుండి 11 గంటల వరకు జరుగును.

స్టేడియం కెపాసిటీ 28 వేల కావున మధురవాడ క్రికెట్ స్టేడియంకు 28 వేల మంది వస్తారు అలాగే వారి వాహనాలు కూడా వేల సంఖ్యలో ఉంటాయి.

కాబట్టి మ్యాచ్‌తో సంబంధంలేని వాహనదారులు మధురవాడ క్రికెట్ స్టేడియం వైపు ప్రయాణించకుండా వేరే మార్గాలలో ప్రయాణించమని తెలియజేశారు.

శ్రీకాకుళం, విజయనగరం, ఆనంద పురం వైపు నుండి వచ్చే బస్సులు, ఇతర కమర్షియల్ వాహనాలు మారికవలస వద్ద ఎడమవైపు తిరిగి జురాంగ్ జంక్షన్ మీదుగా తిమ్మాపురం చేరి కుడివైపు తిరిగి బీచ్ రోడ్డు గుండా ప్రయాణించి ఋషికొండ, సాగర్ నగర్, జోడిగుడ్లపాలెం మీదుగా వెళ్ళవలెను.

శ్రీకాకుళం, విజయనగరం, ఆనంద పురం వైపు నుండి వచ్చే కారులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు మొదలైనవి కార్ షెడ్ ముందు గల పెప్సీ కటింగ్ గుండా మిథిలాపురి కాలనీ మీదుగా ఎంవీపీ సిటీ వెనుకగా వెళ్ళి లా కాలేజీ రోడ్డు మీదగా ఎన్‌హెచ్-16 చేరుకుని నగరంలోకి వెళ్ళవలెను. లా కాలేజ్ రోడ్డు నుండి పనోరమ హిల్స్ మీదుగా ఋషికొండ మీదుగా నగరంలోకి వెళ్ళవచ్చును.

విశాఖపట్నం నగరంలో నుండి ఆనందపురం, విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్ళు బస్సులు ఇతర కమర్షియల్ వాహనములు హనుమంతవాక నుండి ఎడమవైపు తిరిగి ఆరిలోవ బిఆర్‌టిఎస్ రోడ్డులో వెళ్లి అడవివరం వద్ద కుడివైపు తిరిగి ఆనందపురం మీదుగా వెళ్ళవలెను.

(మిగతా 2లో)

## స్వయం సహాయక సంఘాలు మహిళల ఆర్థికాభివృద్ధికి సోపానాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వయం సహాయక సంఘాలు మహిళల ఆర్థికాభివృద్ధికి సోపానాలని ప్రధాన మంత్రి అదనపు కార్యదర్శి అతీష్ చంద్ర పేర్కొన్నారు. బుధవారం ఆయన 5వ జోన్ పరిధిలోని అక్కయ్యపాలెం జగన్నాథపురం సమాఖ్య కమ్యూనిటీ హాల్లోను, 3వ జోన్ సీతమ్మధార ప్రియదర్శిని కమ్యూనిటీ హాల్ నందు స్వయం సహాయక సంఘ మహిళలతో ఏపీయూఎఫ్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీ షా, జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మతో కలిసి సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి అదనపు కార్యదర్శి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా పురోగతిని సాధించుటకు, ఆర్థికంగా బలోపేతం చెందటానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంతో సహకరిస్తాయని, వాటిని స్వయం సహాయక సంఘాల ద్వారా వినియోగించుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వం అందించే పథకాలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక అభివృద్ధి సాధించడంతో పాటు అందరికీ ప్రభుత్వ పథకాలు తెలిసి

(మిగతా 2లో)

## ఫింగర్ ప్రింట్‌తో మనీ విత్‌డ్రా ఈజీయే అనుకున్నారు
### తీగ లాగితే డొంక కదిలింది



ఆధార్ ద్వారా డబ్బు తీసుకునే విధానం చాలా చోట్ల అమల్లో ఉంది. కొంతమంది కేటుగాళ్లు వీటిని ఆసరాగా చేసుకుని 3 రోజుల వ్యవధిలో రూ. 10 లక్షలు కాజేశారు. వీటికి కేవలం ఫింగర్ ప్రింట్స్‌ను మాత్రమే పెట్టుబడిగా పెట్టారు.

ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా నగదు డ్రా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశారు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో బాధితుల ఫింగర్ ప్రింట్స్ సేకరించి ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్(AEPS) ద్వారా డబ్బులు విత్ డ్రా చేశారు. ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా నాలుగు రోజుల్లోనే పది లక్షలకు పైగా డబ్బుని డ్రా చేసినట్లు సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. పేమెంట్

(మిగతా 2లో)

## లారీని ఢీకొట్టిన ఆటో : ఎగిరిపడ్డ విద్యార్థులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో జరిగిన రోడ్డు ప్రమాదం ఊహించుకుంటూనే ఒళ్ళు జలదరిస్తోంది. సిసి కెమెరాలో దృశ్యాలు గగుర్పాటుకు గురిచేస్తున్నాయి. విశాఖ సంగం శరత్ జంక్షన్లో జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదం అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. ఘటనా స్థలిలో పరిస్థితిని చూసి ఆటో డ్రైవర్ మాటలతో లారీ డ్రైవర్ పై అనుమానాలు వ్యక్తమైనప్పటికీ, సీసీ ఫుటేజ్ అసలు విషయం బయట పెట్టేసింది. స్కూలు ఆటో ప్రమాదంలో డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది. ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకొని వెళ్లడమే కాకుండా అతివేగం ప్రమాదానికి కారణమైంది.

(మిగతా 2లో)

## గురునాథరావు ఆశయాలను కొనసాగించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు ఆశయాలను కొనసాగించే శక్తి సామర్థ్యాలు మంత్రి అమర్నాథ్‌కు ఉన్నాయని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి అన్నారు. గురునాథరావు 22వ వర్ధంతి కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న గురునాథరావు విగ్రహానికి సుబ్బారెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గురునాథరావ ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఎక్కడికి వెళ్లినా గురునాథరావు చేసిన మంచి కార్యక్రమాలను ప్రజలు చెప్పుకుంటూ ఉంటారని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు గుర్నాథరావు అండగా నిలబడి వారి జీవితాల్లో వెలుగులు నింపారని, గుడివాడ కుటుంబాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటారని సుబ్బారెడ్డి అన్నారు. గురునాథరావు ఆశయాలను జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో మంత్రి అమర్నాథ్ కొనసాగిస్తారని ఆయన చెప్పారు. ప్రజల హృదయాలలో గుడివాడ కుటుంబం చిరస్థాయిగా నిలిచి ఉంటుందని, ఆ కుటుంబానికి ప్రజల అండదండలు ఎప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

గురునాథరావు విగ్రహం వద్ద నివాళులర్పించిన వారిలో మేయర్ హరి వెంకట కుమారి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఉపాధ్యక్షులు పీల ఉమారాణి, పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు జి.రవి రెడ్డి, పార్టీ కోశాధికారి బొదిలపాటి ఉమామహేశ్వరరావు, డిప్యూటీ మేయర్లు జియాని శ్రీధర్, కట్టుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, పార్టీ నాయకులు కేకే రాజు, సీతంరాజు సుధాకర్, నడింపల్లి కృష్ణంరాజు, అల్లంపల్లి రాజబాబు, యువశ్రీ, విశాఖ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివరామకృష్ణ, పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం తదితరులు ఉన్నారు.

**మింది గ్రామంలో**

ఇదిలా ఉండగా మింది గ్రామంలోని హైస్కూల్ వద్ద ఉన్న గుడివాడ గురునాథరావు విగ్రహానికి మంత్రి అమర్నాథ్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. అలాగే స్కూలు ఆవరణలో ఉన్న గురునాథరావు విగ్రహానికి కూడా అమర్నాథ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రజలకు గురునాథరావు అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుడివాడ రామ్మూర్తి, 68వ వార్డు ఇన్‌చార్జ్ గుడివాడ లతీష్, ఈటి శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

## జెకెసి వినతులు సకాలంలో పరిష్కారం కావాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్నకు చెబుదాం (జెకెసి) ప్రతిష్టాత్మక కార్యక్రమమని, జిల్లా అధికారులు చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా॥ ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. జెకెసిలో వచ్చిన వినతులపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సత్వర పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అధికారులు చూపిన నాణ్యమైన పరిష్కారంతో అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందాలని హితవు పలికారు.

మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లిఖార్జున అధ్యక్షతన పద్మనాభం మండల కార్యాలయ ఆవరణలో గల మండల స్త్రీ శక్తి భవనంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో 74 మంది అర్జీదారులు తమ వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామ, కాలనీల్లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అర్జీలను జిల్లా కలెక్టరుకు సమర్పించారు.

రెవెన్యూ, పౌర సరఫరాలు, ఇళ్ల స్థలాలు, గృహాల మంజూరు, పింఛన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితర సమస్యలపై అర్జీలు అందాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం కార్యక్రమమని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని అన్నారు. దూర ప్రాంతాల నుండి రాలేని అర్జీదారులు, మండల స్థాయిలోనే తమ సమస్యలను

(మిగతా 2లో)


యోగా చేయండి- ఆరోగ్యంగా ఉండండి



కరోనా అనంతరం చాలామంది ఊపిరితిత్తులు, గుండెకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొంతమంది అకస్మాత్తుగా ప్రాణాలు కూడా విడుస్తున్నారు.
ఈ సమస్యకు యోగా చక్కటి పరిష్కారం సూచిస్తుంది.
క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఊపిరితిత్తులు క్రమమైన శ్రమకులోనై అక్కడ ఉన్నక్రిములు తొలగిపోవడమే కాకుండా రక్తప్రసరణ క్రమబద్ధమై గుండెకు బలం చేకూరుతుంది.
సుమారు 35 ఏళ్లుగా విశాఖనగరంలో వేలాదిమందిని యోగాద్వారా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్న
పతంజలి యోగా కేంద్రం సందర్శించండి
పతంజలి యోగా కేంద్రం
చిరునామా : సత్యసాయి ఆర్చి ఎదురుగా, కళ్యాణీ మెస్ ప్రక్కన, ఉషోదయ జంక్షన్, ఎంవీపీ కోలని. విశాఖపట్నం.
యోగా గురువులు : శ్రీ ఘట్టి వేద భాస్కరం
సెల్: 9440332250
యోగా టీచర్లుగా శిక్షణ పొందండి
ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా సర్టిఫికేట్ పొందండి.

# జగన్ కి మరోసారి మద్దతివ్వాలి-ఎమ్మెల్యే కన్నబాబు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** దేశంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో 175 సీట్లలో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఆంధ్రాకు జగనే సీఎం కావాలి అనే తీర్పు త్వరలోనే రానుందని బుధవారం యలమంచిలి మున్సిపాలిటీలో తులసీనగర్ వార్డు, మండలంలో మేజర్ పంచాయతీ ఏటికొప్పాకలో యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యువి. రమణమూర్తి రాజు అన్నారు. మున్సిపాలిటీలో తులసీ నగర్ సచివాలయ పరిధికి సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశాఖ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త, ఏపీ ఎంఎస్ఎండీసీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యేతో కలిసి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్ళా రమాకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గత ఎన్నికల ముందు రాష్ట్రంలో చేసిన పాదయాత్రలో పేదవారి కష్టాలను తెలుసుకుని, దానికనుగుణంగా మ్యానిఫెస్టోని తయారు చేసి నవరత్నాల ద్వారా మహిళలకు, విద్యార్థులకు, వృత్తి పనుల వారికి, ప్రతీ ఒక్కరికీ అనేక సంక్షేమ పథకాల ద్వారా తమ వార్డులో ఇప్పటివరకు సుమారు రూ.4.69కోట్ల ఆర్థిక లబ్దిని చేకూర్చారని, ఇదే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతీ ఒక్కరూ రానున్న ఎన్నికల్లో మరలా జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.ఎస్.కొండల రావు, వైస్ ఛైర్మన్లు గుప్తా, నాగేశ్వరరావు, మున్సిపల్ డి ఈ ఈ కె.వీరయ్య, టిపిఓ శ్రీలక్ష్మి, ఆర్వో నీలిమ, ఆర్ ఐ గోవింద్, సంతోష్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25 నాటికి కాఫీ రైతులకు చెల్లింపులు

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** గిరిజన రైతుల నుండి కాఫీ కొనుగోలు చేస్తున్న వ్యాపార సంస్థలు, దళారులు కాఫీ రైతులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. చింతపల్లి ఎకోపల్పింగ్ యూనిట్‌కు కాఫీ పళ్లను విక్రయిస్తున్న కాఫీ రైతులకు ఈనెల 25వ తేదీలోగా చెల్లింపులు పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాఫీ, హార్టీకల్చర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ ఫలసాయం కొనుగోలులో పారదర్శకత, నిజాయితీ ఉండాలన్నారు. అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించనని హెచ్చరించారు. కాఫీ రైతుల నుండి ఇప్పటి వరకు 342 మెట్రిక్ టన్నులు కాఫీ పళ్లను సేకరించారని చెప్పారు. 200 మెట్రిక్ టన్నుల వరకు కాఫీ రైతులకు సుమారు కోటి రూపాయలు చెల్లించారని చెప్పారు. మిగిలిన 142 మెట్రిక్ టన్నులకు చెల్లింపులు చేయాలని ఆదేశించారు. కాఫీ రైతులకు పారదర్శకంగా చెల్లింపులు చేయాలని చెప్పారు. అధికారులు జవాబుదారీగా ఉండాలన్నారు. గిరిజన సహకార సంస్థ కొనుగోలు చేస్తున్న కాఫీ రైతుల వివరాలు సేకరించాలని సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో సమావేశాలు నిర్వహించాని చెప్పారు. కాఫీ రైతులు దళారులకు కాఫీ ఉత్పత్తులను విక్రయించ కూడదని సూచించారు. దళారులు తూకంలో మోసాలు చేస్తారన్నారు. కాఫీ పళ్లను సేకరించడానికి అవసరమైన గోనె సంచులను కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ అరకు వ్యాలీ నుండి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, కాఫీ బోర్డు డిడి రమేష్, కాఫీ సహాయ సంచాలకులు ఎన్. అశోక్, ఉద్యాన వన శాఖ ఉప సంచాలకులు పి.రమేష్ కుమార్ రావు, 11 మండలాల హార్టీకల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పంచాంగం

గురువారం 23-11-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : శు. ఏకాదశి రా. 08.26
నక్షత్రం : ఉత్తరాభాద్ర సా. 05.26
వర్జ్యం : తె. 04.42 ల 06.12

# ఇన్స్‌పెక్టర్‌పై అనుచిత వాఖ్యలుచేసిన అక్బరుద్దీన్ ఒవైసీపై కేసు



ఎన్నికల ప్రచారంలో పోలీసు ఇన్‌స్పెక్టర్‌ను బహిరంగంగా బెదిరించినందుకు AIMIM ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీపై కేసు నమోదైంది. సంతోష్‌నగర్ పోలీసులు అసదుద్దీన్ ఒవైసీ తమ్ముడు అక్బరుద్దీన్‌పై ఆర్పీ యాక్ట్ కింద Cr.No.308/2023 సెక్షన్ 353, 153(ఎ), 506, 505(2), సెక్షన్ 125 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

చాంద్రాయణగుట్టలో ఎంఐఎం అభ్యర్థి అక్బరుద్దీన్ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం నవంబర్ 21వ తేదీన హైదరాబాద్‌లోని లలితాబాగ్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తుండగా మోడల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం సమావేశాన్ని సమయానికి ముగించాలని పోలీసు ఇన్‌స్పెక్టర్ అతన్ని కోరారు. విధుల్లో ఉన్న పోలీసు ఇన్‌స్పెక్టర్‌ను బెదిరించి అక్కడి నుంచి అక్కడి నుంచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేశారు. రాత్రి పదిగంటలకు ప్రచారం ముగించాల్సి ఉండగా ఐదు నిమిషాల ముందే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. సంతోషన్‌నగర్ ఇన్‌స్పెక్టర్ పి.శివచంద్రని చూసిన అక్బరుద్దీన్ ఫుల్ ఫైర్ అయ్యారు.

ప్రచార సమయానికి ఇంకా 5 నిమిషాలు ఉండగానే పోలీసులు తన సభను అడ్డుకోవడం ఏంటని మండిపడ్డారు. ఈ ఐదు నిమిషాలు కూడా మాట్లాడతానని. తనను ఆపే దమ్మున్నోడు పుట్టలేదంటూ ఇన్‌స్పెక్టర్‌పై ఫైర్ అయ్యారు. ఒక్కసైగ చేస్తే చాంద్రాయణగుట్ట నుంచి పరుగులు పెట్టాల్సిందే అంటూ ప్రసంగించారు. తనకు ఇక్కడ పోటీయే లేదని పోలీసులే ఇప్పుడు ప్రత్యర్థులుగా వస్తున్నారన్నారు. రండి గెలిచేది మీరా-నేనా అంటూ సవాల్ విసిరారు.

అక్బరుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యలను పార్టీ చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సమర్థించారు. సమయానికి ముందే వెళ్ళిపోవాలనడం సరికాదన్నారు. ఎన్నికల సంఘం కెమెరాలో స్పష్టంగా ఉందని, దీనిపై ఈసీ చర్యలు తీసుకోవాలని అసద్ డిమాండ్ చేశారు.

# ఫిషింగ్ హార్బర్ అగ్ని ప్రమాద బాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో ఆదివారం అర్ధరాత్రి దురదృష్టవశాత్తూ, భారీ అగ్ని ప్రమాదం జరిగి దాదాపు నలభై నాలుగు (44) ఫిషింగ్ లైసెన్స్ ఉన్న బోట్‌లకు నిప్పు అంటుకుని ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి లోనయన ఘటన విదితమే. ఈ నేపథ్యంలో వారిని ఆదుకోవాలని కోరుతూ విశాఖ పార్లమెంట్ సభ్యుడు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ ప్రధాని నరేంద్ర మోదికి మత్స్య, పశు సంవర్ధక - పాడిపరిశ్రమ శాఖల మంత్రి పురుషోత్తం రుపాజికి, అభ్యర్థిస్తూ ఓ లేఖను పంపారు. ఈ లేఖలో పూర్తి వివరాలను వెల్లడిస్తూ ఈ ప్రమాదంలో 35 బోట్లు పూర్తిగా దెబ్బతిన్నాయి, సముద్రంలో మునిగిపోయాయి, 9 పడవలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో, ఈ ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు ఏపి ముఖ్యమంత్రి 80 శాతం పరిహారం / ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. పై విషయాలను దృష్టిలో ఉంచుకుని,



విశాఖపట్నంలో మత్స్యకారుల సంఘం, ఒక ప్రధాన సంఘం అని మీ దృష్టికి తీసుకురావడం జరిగింది అని తెలిపారు. వారి జీవనోపాధికి ఫిషింగ్ మాత్రమే ఆదాయ వనరుగా వారు పూర్తిగా సముద్రపు చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్నారని ఈ మత్స్యకార సామాజిక వర్గంలో చాలా మంది పేద, బలహీన వర్గాలు ఉన్నాయి. వారు సముద్రంలో పడవల నుంచి చేపలను పట్టుకుని ఫిషింగ్ హార్బర్‌లో అమ్ముతూ జీవిస్తున్నారు. ఈ ఫిషింగ్ హార్బర్‌లో ఒక్కో బోటుపై దాదాపు 25 నుంచి 30 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. దీంతో ఈ భారీ అగ్ని ప్రమాదంలో మొత్తం 44 పడవలు కోల్పోయిన మత్స్యకారులు తమ ఆదాయానికి మరో ప్రత్యామ్నాయం లేకుండా చీకట్లో మగ్గిపోయి వారి జీవనోపాధి అగమ్యగోచరంగా మారింది. కావున, పైన పేర్కొన్న పెద్ద ప్రమాదం విషయంలో తగిన చొరవ తీసుకుని, మిగిలిన 20 శాతం పరిహారం/ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయడానికి అవసరమైన అనుకూలమైన ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా మత్స్య, పశుసంవర్ధక - పాడిపరిశ్రమ శాఖల మంత్రి, భారత ప్రభుత్వం వారు అందించాలని, కనీసం ఆ మొత్తాన్ని భరించే స్థితిలో లేకపోవడంతో ఈ ప్రమాదంలో బాధితులు నష్టపోయారని, కనుక వారిని ఆదుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని పార్లమెంట్ సభ్యుడు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎం.వి.వి. సత్యనారాయణ ఆ లేఖలో విపులీకరించినట్లు తెలిపారు.

# చిన్నారులకు గాయాలు - కళ్ళు చెమర్చాయి : పురందేశ్వరి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 'విశాఖపట్నంలో సంఘం శరత్ థియేటర్ సమీపంలో స్కూల్ పిల్లలతో వెళ్తున్న ఆటో రోడ్డు ప్రమాదానికి గురవడం అత్యంత బాధాకరం. ఈ ప్రమాద దృశ్యాలు చాలా హృదయవిదారకంగా ఉన్నాయి. వీడియో దృశ్యాలు చూస్తే కళ్లు చెమర్చాయి. ఈ ప్రమాదంలో అభంశుభం తెలియని చిన్నారులు గాయాల పాలై, వారు క్షోభను అనుభవించడం చూస్తుంటే కళ్ళు చెమర్చుతున్నాయి. ఈ ప్రమాద ఘటనపై తక్షణమే ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారించి, తగ్గిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులకి మెరుగైన వైద్య సహాయం అందించాలి' అని పురందేశ్వరి తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### నేడు ఇండియా, ఆస్ట్రేలియా టీ-20 ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్

విశాఖపట్నం నగరంలో నుండి ఆనందపురం, విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్ళు కార్లు ద్విచక్ర వాహనాలు ఆటోలు మొదలైనవి హనుమంతవాక జంక్షన్ నుండి ఎడమవైపు తిరిగి అడవివరం మీదుగా ఆనందపురం వెళ్ళవచ్చు లేదా హనుమంతవాక జంక్షన్ లేదా విశాఖ వ్యాలీ జంక్షన్ లేదా ఎండాడ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి బీచ్ రోడ్ గుండా తిమ్మాపురం వద్ద ఎడమవైపు తిరిగి మారికవలస వద్ద ఎన్‌హెచ్-16 చేరుకోవచ్చును.

**క్రికెట్ మ్యాచ్ చూడడానికి వచ్చు వాహనదారులకు సూచనలు:** విశాఖపట్నం నగరం నుండి స్టేడియం వైపుకు వచ్చు వీవీఐపీ, వీఐపీ వాహనదారులు ఎన్‌హెచ్-16 స్టేడియం వరకు ప్రయాణించి ఎ గ్రౌండ్, బి గ్రౌండ్ మరియు వి కన్వెన్షన్ గ్రౌండ్లలో వారి వారి పాసు ప్రకారం చేరుకోవలెను.

విశాఖపట్నం వైపు నుండి క్రికెట్ స్టేడియంకు వచ్చు ఇతర టికెట్ హోల్డర్స్ ఎన్‌హెచ్-16లో ప్రయాణించి స్టేడియం వద్ద గల హెూల్‌సేజ్ హెూం జంక్షన్ వద్ద ఎడమవైపు తిరిగి సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్లో పార్కింగ్ చేసుకొనవలెను.

శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం, గంభీరం, బోయపాలెం, కొమ్మాది వైపు నుండి వచ్చువారు కార్ షెడ్ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి సాంకేతిక కాలేజ్ పార్కింగ్ గ్రౌండ్ చేరవలెను లేదా కార్ షెడ్ జంక్షన్ ముందు గల పెప్సీ కటింగ్ నుండి ఎడమవైపు తిరిగి మిథులాపురి కాలనీ మీదుగా వచ్చి ఎంవీపీ సిటీ డబల్ రోడ్డు, పోలిశెట్టి వేణుగోపాలరావు గ్రౌండ్ లో పార్కింగ్ చేయవలెను.

విశాఖపట్నం నగరం నుండి లేదా భీమిలివైపు నుండి బీచ్ రోడ్డు మీదగా స్టేడియం కు వచ్చు వారు ఐటీ సెజ్ మీదుగా వచ్చి ఎంవీపీ సిటీ డబల్ రోడ్డు చేరి పార్కింగ్ చేసుకోవలెను.

విశాఖపట్నం నగరం నుండి వచ్చే ఆర్‌టిసి స్పెషల్ బస్సులు ఎన్‌హెచ్-16 లో రాకుండా బీచ్ రోడ్‌లో వచ్చి ఐటీ సెజ్ మీదుగా లా కాలేజీ రోడ్డులో పార్కింగ్ చేయవలెను.

శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి వచ్చే ఆర్‌టిసి స్పెషల్ బస్సులు మారికవలస వద్ద ఎడమవైపు తిరిగి తిమ్మాపురం రోడ్డు మీదుగా వచ్చి జురాంగ్ జంక్షన్ వద్ద కుడివైపుకు తిరిగి లా కాలేజ్ వద్దకు చేరుకుని పార్కింగ్ చేయవలెను.

పత్రికా విలేకరులు తమ వాహనాలను తమకు కేటాయించిన గేట్ నెం.10 & 11 (శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద) పార్కింగ్ స్థలమునకు కార్ షెడ్ మీదుగా చేరుకొని పార్కింగ్ చేసుకోవలేను.

మ్యాచ్ అనంతరం సాంకేతిక కాలేజ్ పార్కింగ్ గ్రౌండ్ లో పార్కింగ్ చేసుకున్న వాహన దారులు తిరిగి వెళ్ళేటప్పుడు విజేత సూపర్ మార్కెట్ మరియు కార్ షెడ్ మీదుగా ప్రయాణించవలెను.

### స్వయం సహాయక సంఘాలు మహిళల ఆర్థికాభివృద్ధికి సోపానాలు

ఉండాలన్నారు. ప్రభుత్వ పథకాలు, కొత్త సంఘాల ఏర్పాటు వారికి రివాల్వింగ్ ఫండ్, పీఎం స్వానిధి, హౌసింగ్ మొదలైనవి స్వయం సహాయక సంఘ మహిళలకు ఆయన వివరించారు. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు పొందడంతో పాటు అవి తిరిగి చెల్లించే విధానం విధానాన్ని సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మెప్మా మేనేజింగ్ డైరెక్టర్ వి.విజయలక్ష్మి, జివిఎంసి అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ, పథక సంచాలకులు (యు సి డి) కె వి పాపునాయుడు, మెప్మా అధికారులు, స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఫింగర్ ప్రింట్‌తో మనీ విత్‌డ్రా ఈజీయే అనుకున్నారు

సిస్టమ్‌ను మిస్ యూజ్ చేస్తూ నగదు విత్ డ్రా చేస్తున్న ముఠాను పట్టుకున్నారు.

ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ ద్వారా ఎలాంటి ఓటీపీ, అకౌంట్ డీటెయిల్స్ ద్వారా రూ. 10 వేల వరకు మనీ విత్ డ్రా చేసుకోవచ్చు. దీంతో నిందితులు సుమారు 2500 మంది ఫింగర్ ప్రింట్స్‌ను మీ-సేవ సెంటర్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో తీసుకున్నారు. వారి అకౌంట్‌లో ఉన్న మనీని ఫింగర్ ప్రింట్స్ ఉపయోగించి పీఓఎస్ మిషన్ ద్వారా డబ్బులు విత్ డ్రా చేసుకున్నారు.

ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్స్ సిస్టమ్ సర్వీసెస్ అందిస్తున్న ఫినో పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (FINO bank) ఇచ్చిన కంప్లెయింట్ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగారు. నిందితులంతా నగదు విత్ డ్రా చేయడానికి ఇమేజ్ ప్యాక్ స్టాంప్ మిషన్, సీమాందర్ మిషన్‌ను ఫ్లిప్‌కార్ట్‌లో కొనుగోలు చేశారని సీసీఎస్ జాయింట్ సీపీ గజరావ్ భూపాల్ తెలిపారు. అలాగే ఫింగర్ ప్రింట్స్‌ను క్లోన్ చేయడానికి పాలిమర్ లిక్విడ్, ఏబీ పౌడర్‌ని ఉపయోగించారన్నారు. నిందితులంతా బీటెక్ చేసిన వారని ఈజీ మనీ సంపాదించడానికి ఈ స్కామ్ చేసినట్టు హైదరాబాద్ సీసీఎస్ జాయింట్ సీపీ గజరావ్ భూపాల్ తెలిపారు.

ఏపీలోని ప్రకాశం జిల్లాలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో పని చేస్తున్న నరేంద్ర నిందితులకు 2500 మంది ఫింగర్ ప్రింట్స్, ఫోన్ నెంబర్స్, డేటాను ఇచ్చాడని తెలిపారు సైబర్ క్రైమ్ డీసీపీ దార కవిత ఈ డేటా ఆధారంగా నిందితులు పీఓఎస్ ద్వారా డబ్బులు డ్రా చేశారన్నారు. ఇప్పటివరకు 10 లక్షల మనీ విత్ డ్రా చేశారని చెప్పారు. ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ ద్వారా మనీ విత్ డ్రా చేయాలంటే మర్చెంట్ ఐడీ ఉండాలని శ్రీను అనే వ్యక్తికి నిందితులు మర్చెంట్ ఐడీ ఇప్పించి అతనికి తెలియకుండా మనీ విత్ డ్రా చేసుకున్నారని పోలీసులు తెలిపారు. బాధితుల్లో ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వారున్నారని తెలిపారు సైబర్ క్రైమ్ పోలీసులు.

### లారీని ఢీకొట్టిన ఆటో : ఎగిరిపడ్డ విద్యార్థులు

**ప్రమాదం అలా జరిగింది**

అది బుధవారం ఉదయం 7:30 సమయం. విశాఖలోని బేతని స్కూలు విద్యార్థులను ఎక్కించుకుని వారి ఇళ్ళ నుంచి బయలుదేరాడు ఆటో డ్రైవర్. మరో ఐదు నిమిషాల్లో స్కూలుకు చేరుకుంటారు. ఉదయం 7.25 గంటలకు సంగం జంక్షన్ డైమండ్ పార్క్ వైపు నుంచి వెళ్తున్న ఆటో అంబేద్కర్ విగ్రహం వైపు వెళ్లేందుకు సంగం శరత్ జంక్షన్ దగ్గర రోడ్డు క్రాస్ చేస్తోంది. అప్పటికే రైల్వే స్టేషన్ వైపు నుంచి ఆశీలుమెట్ట వైపు ఓ లారీ జంక్షన్ క్రాస్ చేస్తూ మధ్య వరకు వచ్చేసింది. హై స్పీడ్‌గా స్కూలు పిల్లలతో వెళ్తున్న ఆటో లారీ ముందు భాగం ఎడమవైపు బలంగా ఢీకొట్టింది. నిర్లక్ష్యంతో ఆటోను డ్రైవర్ కంట్రోల్ చేయలేక జంక్షన్ దాటుతున్న లారీను అతివేగంతో వెళ్లి ఢీకొట్టాడు. ఢీకొట్టిన తర్వాత ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న కొంతమంది విద్యార్థులు కిందపడిపోయారు. మరి కొంతమంది ఆటోలోనే చిక్కుకున్నారు. దీంతో స్థానికులు పరుగులు పెట్టి వెళ్లి విద్యార్థులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్‌తో కలిపి అందులో 9 మంది ప్రయాణిస్తున్నారు. వారిలో డ్రైవర్ సహా ఎనిమిది మంది గాయపడ్డారు.

విశాఖలో ఒకేరోజు ఒకే సమయంలో రెండు వేరువేరు చోట్ల స్కూలు ఆటోలు ప్రమాదానికి గురి కావడంతో పేరెంట్స్ లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం సరేసరి, అధికారులు కూడా కేసులు పెడతారు. కానీ స్కూలుకు పంపే పేరెంట్స్ కూడా పిల్లల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**విద్యార్థులను పరామర్శించిన వైవి సుబ్బారెడ్డి**

విశాఖపట్నంలో ఆటోలో వెళ్తున్న స్కూల్ విద్యార్థులు ప్రమాదంలో గాయపడ్డారు. గాయపడ్డ విద్యార్థులను విశాఖపట్నంలోని స్థానిక సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో పరామర్శించి, పిల్లల తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, పిల్లల హాస్పిటల్ ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని హాస్పిటల్ యాజమాన్యానికి చెప్పారు మాజీ టీటీడీ ఛైర్మన్, వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ వైవి సుబ్బారెడ్డి. సుబ్బారెడ్డితో పాటు మంత్రి గుడివాడ అమర్నాథ్, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

**స్కూలు విద్యార్థులను తీసుకుపోతున్న ఆటోలు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలి**

స్కూలు విద్యార్థులను తీసుకుపోతున్న ఆటోలు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని డి.టి.సి రాజ రత్నం తెలియజేశారు.

ఆటో నడిపి డ్రైవర్లు ఆరుగురు స్కూలు విద్యార్థులను మాత్రమే తీసుకొనిపోవాలి, అంతకంటే ఎక్కువ మందిని తీసుకుపోరాదు. ఆటోకు పర్మిట్, ఇన్సురెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్లు, చెల్లుబాటులో ఉన్న పత్రములు కలిగి ఉండాలి. ఇప్పటికే ప్రత్యేక తనిఖీలు చేపట్టి నిబంధనలను పాటించకుండా, అధికంగా స్కూలు విద్యార్థులను తీసుకుపోతున్న 28 ఆటోల పై కేసులు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. స్కూలు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆటోలో 6గురు కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే ఆ ఆటోలలో తమ పిల్లలను పంపకుడదని, వేరే ఆటోలో వారిని పంపాలని, అలాగే తల్లిదండ్రులు వారి పిల్లలను స్కూలుకు సకాలంలో పంపాలి. తల్లిదండ్రులు ఆలస్యం చేయడం వలన ఆటో డ్రైవర్లు ఆలస్యం అవుతుందని, వేగంగా వాహనాన్ని నడపడం వలన ప్రమాదాల బారిన పడటం జరుగుతుందని, కనుక తల్లిదండ్రులు వారిని పిల్లలను సమయానికి ముందే వారిని తయారు చేసి పంపాలని తెలియజేశారు. అలాగే ఎవరైనా ఆటోలలో అధిక ప్యాసింజర్లను ఎక్కించినా, పరిమితికి మించి స్కూలు విద్యార్థులను తీసుకుపోయినా, ప్రమాదకరమైన రీతిలో ప్రయాణీకులను ఎక్కించినా, నడిపినా వారి వాహనాలను సీజు చేస్తామని తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. కనుక అందరూ ఇది గమనించి నిబంధనలను పాటించాలని తెలియజేశారు. స్కూలు ఆటోలు మరియు బస్సుల పై ఈ తనిఖీలు కొనసాగుతాయని వారు ఆ ప్రకటనలో తెలియజేశారు.

### జెకెసి వినతులు సకాలంలో పరిష్కారం కావాలి

తెలియజేసి, వాటిని పరిష్కరించు కొనేందుకు ఇదో చక్కని వేదికని తెలిపారు. ఈ కార్యక్రమం ముగిసిన పిదప వచ్చిన అర్జీలపై మండలస్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని జిల్లా అధికారులకు పిలుపునిచ్చారు.

అర్జీదారుల సమస్యలను సావదానంగా వింటూ క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు చూపిన పరిష్కారంతో అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో భీమిలి రెవిన్యూ డివిజనల్ అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.పోలినాయుడు,పద్మనాభం మండల తహశీల్దార్ వేణు గోపాలరావు, ఎం.పి.డి.ఓ విజయకుమార్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

గురువారం 23-11-2023


## నవగ్రహాలు - శివాలయాలు

జ్యోతిష్య శాస్త్రంలో నవగ్రహాలు చాలా ప్రధానమైనవి. అనంతవిశ్వంలో కంటికి కనిపించే సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, కొన్ని గ్రహాల పరిశీలన - ప్రాణులపై వాటి ప్రభావంతో వాతావరణంలో క్రమబద్ధమైన మార్పులు, వాటికీ మానవ జీవితంతో ఉన్న సంబంధము మొదలైనవి జ్యోతిష్యశాస్త్ర అవిర్భావానికి కారణం అయ్యాయి.

నవగ్రహాల స్థితి కారణంగానే వ్యక్తుల జాతకాలు చెబుతారు జ్యోతిష్యులు. ఈ క్రమంలో ఏవైనా గ్రహదోషాలు ఉంటే కొందరు పూజలు కూడా చేస్తారు. అయితే ఈ నవగ్రహాలు అనేవి ప్రధానంగా శివాలయాల్లోనే మనకు ఎక్కువగా కనిపిస్తాయి.

కొన్ని క్షేత్రాల్లో నవగ్రహాలు ఒకే మందిరంలో దర్శనమిస్తూ వుంటే, మరికొన్ని క్షేత్రాల్లో ఒక్కో గ్రహానికి ఒక్కో ప్రత్యేకమైన మందిరం కనిపిస్తూ వుంటుంది.

నవగ్రహాలు ఎలా కొలువైవున్నా అసలు ఇవి ఎక్కువగా శివాలయాల్లోనే ఎందుకు ఉంటాయనే సందేహం కొంతమందికి కలుగుతుంటుంది. నవగ్రహాలకు శివుడితో గల సంబంధమేమిటో తెలుసుకోవాలి. ఇందుకు శాస్త్రంలో చాలా స్పష్టమైన సమాధానం కనిపిస్తోంది.

నవగ్రహాలలో ఒక్కో గ్రహానికి, ఒక్కో అధిష్టాన దేవతను నియమించినది శివుడే. అంతేకాకుండా గ్రహాలకు మూలమైనటువంటి సూర్యదేవుడుకి అధిదేవత కూడా శివుడే.

ఈ కారణంగానే గ్రహాలన్నీ కూడా శివుడి ఆదేశానుసారమే సంచరిస్తూ వుంటాయి. అందువల్లనే శివాలయాల్లో నవగ్రహ మంటపాలు ఎక్కువగా దర్శనమిస్తూ వుంటాయి.

ఆదిదేవుడైన పరమశివుడి అనుగ్రహమే వుంటే నవగ్రహదోషాలు ఎలాంటి ప్రభావం చూపలేవని పురాణాలు చెప్పడం వెనుక గల కారణం కూడా ఇదే.

అంతెందుకు త్రయోదశి శనివారం నాడు వస్తే ఆ రోజును శనిత్రయోదశిగా వ్యవహరిస్తారు. శనివారం శ్రీమహావిష్ణువుకు ప్రీతిపాత్రమైన రోజు. అలాగే త్రయోదశి పరమేశ్వరునికి ఇష్టమైన దినం.

అందుకనే త్రయోదశి శనివారంనాడు వస్తే శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైనది.

శని జన్మించిన తిథి కూడా త్రయోదశి, అందుకనే శని త్రయోదశికి అంతటి విశిష్టత ఏర్పడింది. ఈ రోజున శనికి ప్రత్యేకమైన పూజలు చేస్తే శనిదోషాలైనుఏలినాటిశని, అష్టమశని, అర్థాష్టమశని, కంటకశని, తదితర దోషాల నుంచి విముక్తి లభిస్తుంది.

## ప్రయోజనం కల్పించడమే వికసిత్ భారత్



**విజయవాడ, (పీఐబీ):** పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర బుధవారం చెముడుగుడ, పి.అమిటి గ్రామాల్లో జరిగింది. మండలం లోని చెముడుగుడలో జరిగిన కార్యక్రమంలో రాబర్ట్ పాల్, జిల్లా వ్యవసాయ అధికారి బి.సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి ఎస్.సల్మాన్ రాజు, ఎంపీడీఓ, ఎన్.చంద్రకళ, సర్పంచ్, వ్యవసాయ బ్యాంకు, వైద్య అధికారులు పాల్గొని ప్రభుత్వ పథకాలు మారుమూల ప్రాంతాల పేద ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పథకాల సమాచారం అందిస్తూ ప్రజలకు అవసరమైన ఆర్థిక సేవలు, విద్యుత్ కనెక్షన్లు, ముఖ్యంగా ఉజ్వల యోజన ద్వారా వంట సిలిండర్ల సదుపాయం, పారిశుద్ధ్య సౌకర్యాలు, గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ వంటి ప్రయోజనాలను పేదలకు అందించటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించి, ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన, రైతులకు డ్రోన్ ద్వారా వ్యవసాయ విధానాలపై అవగాహన, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కోసం లబ్దిదారుల పేర్లు నమోదు చేసారు. కార్యక్రమంలో గ్రామస్తుల చేత వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను గురించి పలువురు గ్రామస్తులు తమ అనుభవాలను తెలియజేసారు. ప్రభుత్వ పథకాలు, సేవలు పై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. సెక్రటేరియట్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు సుమారు వెయ్యిమందికి పైగా గ్రామస్తులు పాల్గొన్నారు. ఆయుష్మాన్ భారత్-14బీ పిఎం ఉజ్వల యోజన-97 జన్ ధన్ యోజన-13 జీవన్ జ్యోతి బీమా యోజన-06బీ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్-01, పిఎం కిసాన్ సమాన్ బీపిఎం పోషన్ అభియాన్‌బీ హర్ ఘర్ జల్ - జల్ జీవన్ మిషన్ బీ తదితర పథకాల అమలుకు చర్యలు ఈ సంధర్భంగా చేపట్టడం జరిగింది.

పి.అమిటి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో టి.చంద్రావతి, సర్పంచ్, సచివాలయం మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, సుమారు తొమ్మిది వందలమంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## 25న కార్తిక దామోదర దీపోత్సవం



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఈ నెల 25న కార్తిక దామోదర దీపోత్సవం నిర్వహించనున్నారు. శనివారం సాయంత్రం 6 గంటలకు లక్ష తులసి పూజ, 8 గంటలకు కార్తిక దామోదర దీపోత్సవం కొనసాగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలు మోసపోవద్దు: కర్ణాటక మాజీ సీఎం యడియూరప్ప

తెలంగాణ ఆరు గ్యారెంటీలు అంటూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తోందని, కానీ ప్రజలు మోసపోవద్దని బీజేపీ నేత, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప అన్నారు. బీజేపీ తరఫున ప్రచారం చేయడానికి హైదరాబాద్‌కు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్ణాటకలో ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విఫలమైందన్నారు. అక్కడ ఐదు హామీలను అమలు చేయలేకపోయిందని, తెలంగాణ ప్రజలు ఆరు హామీలతో మోసపోవద్దని హెచ్చరించారు. కర్ణాటక ప్రజలను మోసం చేసిన సిద్ధరామయ్య ప్రభుత్వం దివాలా దిశగా నడుస్తోందని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఇక్కడ బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పారు.

## విశాఖ నగరం పచ్చని పర్యావరణం

### ప్రధానమంత్రి అదనపు కార్యదర్శి అతీష్ చంద్ర



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరాన్ని పర్యావరణంతో కూడిన పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో జివిఎంసి ప్రతిష్టాత్మకంగా ఎకో-వైజాగ్ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, విశాఖ నగరం ఒక పచ్చని పర్యావరణమని, విశాఖ అందాలకు చెట్లు ఆభరణం లాంటివని ప్రధానమంత్రి అదనపు కార్యదర్శి అతీష్ చంద్ర పేర్కొన్నారు. బుధవారం ఆయన "గ్రీన్ మై స్ట్రీట్" కార్యక్రమంలో భాగంగా జివిఎంసి 2వ జోన్ పరిధిలోని హనుమంతవాక జంక్షన్ వద్ద నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఏపీ.యు.ఎఫ్.ఐ.డి.సి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.జి.లక్ష్మి షా, జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మతో కలిసి మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరంగా విశాఖ ఎంతో అనుకూలమైనదని సువిశాలమైన విశాఖ నగరానికి తీరప్రాంతం ఒక మణిహారమని, విహారయాత్రికలు, సందర్శకులు, పర్యాటకులు విశాఖ నగరానికి ఎంతోమంది విచ్చేస్తూ ఉంటారని, వారందరికీ మంచి పర్యావరణంతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు జీవీఎంసీ చేస్తున్న ఈకో వైజాగ్ కార్యక్రమం చేపట్టి పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ మొదలైన వాటికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. విశాఖ అందాలు పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దడం ఇక్కడ పాలకులు, అధికారులు పాత్ర ఎంతో ఉందన్నారు.

అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జివిఎంసి ప్రతిష్టాత్మకంగా ఎకో క్లీన్, ఎకో గ్రీన్, ఎకో బ్లూ, ఎకి జీరో ప్లాస్టిక్, ఎకో జీరో పొల్యూషన్ అనే ఐదు అంశాలతో కూడిన "ఎకో వైజాగ్" అనే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టి, ఎకో క్లీన్ కార్యక్రమంలో భాగంగా "గ్రీన్ మై స్ట్రీట్" అనే నినాదంతో విశాఖ నగరంలో సుమారు పదివేల మొక్కలను నాటేందుకు జివిఎంసి కమిషనర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. నగర ప్రజలందరూ విధిగా ఇంటిలో, మొక్కలను నాటి పచ్చని పర్యావరణాన్ని పెంపొందించాలని ఆమె అన్నారు.

తదుపరి జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు దాదాపు పదివేల మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని 6, 9, 12 , 13 వ వార్డులలోని పలు ప్రాంతాలలో 1000 ఔషధ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఈరోజు చేపట్టడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాసరావు, ఎస్ ఎస్ వర్మ, డాక్టర్ వి. సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, డిడిహెచ్ దామోదరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్(యు సి డి) పాపునాయుడు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, కార్పొరేటర్లు కోరుకొండ స్వాతి దాస్, అక్రమాని రోహిణి, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపఎంపీ, బీపఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)

9-3-16, పిఠాపురం కోలని,

విశాఖపట్నం- 530003

ఫోన్: 8247526179

Compli

# జామిలో పంటకోత ప్రయోగాలు




**జామి, (విశాఖ సమాచారమ్):** జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆధ్వర్యంలో జామి మండలం జాగారం గ్రామంలో వరి పొలాల్లో బుధవారం పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ప్లాటులో సుమారు 18.680 కిలోల ఉత్పత్తిని నిర్ధారించారు. దీని ప్రకారం ఎకరాకు సగటున సుమారుగా 2,988 కిలోల ఉత్పత్తి నమోదయ్యింది. ఒక్కో బస్తా 75 కిలోల చొప్పన ఎకరాకు సుమారు 39.85 బస్తాల సగటు దిగుబడిగా లెక్కగట్టారు.

ఈ ప్రయోగాల్లో జిల్లా వ్యవసాయ అధికారి విటి రామారావు, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, ముఖ్య ప్రణాళికా శాఖ, వ్యవసాయ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనులకు దుప్పట్ల పంపిణి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** విజయనగరం జిల్లా తగరపువలసకు చెందిన కొండపేటకు చెందిన ప్రయర్ పవర్ చర్చి వారి ఆధ్వర్యంలో అనంతగిరి సరస్వతీ నగర్, అరకులోయలోని చంపగుడ గ్రామాల్లో హెల్పింగ్ హ్యాండ్ సంస్థ పేద గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సంస్థ డైరెక్టర్ పాస్టర్ తిమోతీ మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా పెరుగుతూ ఉండడంతో ఈ ప్రాంతంలో పేద గిరిజనులకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.

తమ సంస్థ విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**గుమ్మలక్ష్మీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కొండవాడ, లక్కగూడ గ్రామాల్లో జరిగింది. మండలంలోని కొండవాడలో జరిగిన కార్యక్రమంలో పి.సల్మాన్ రాజు, ఎంపీడీఓ, ఎం.కృష్ణా రావు, సర్పంచ్, వ్యవసాయ, బ్యాంకు, వైద్య అధికారులు పాల్గొని ప్రభుత్వ ప్రధాన పథకాల ప్రయోజనాలు, వాటి సమాచారం, సేవలు గురించి ప్రజలకు వివరించారు. గిరిజన ప్రాంతాల్లో అవసరమైన ఆర్థిక సేవలు, విద్యుత్ కనెక్షన్లు, వంట సిలిండర్ల సదుపాయం, పారిశుధ్య సౌకర్యాలు, పేదలకు గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ వంటి ప్రయోజనాలను అందించటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించి, ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అదే విధంగా గ్రామంలో రైతులకు డ్రోన్ ద్వారా వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కోసం సంబంధిత సిబ్బంది లబ్ధిదారుల పేర్లు నమోదు చేసారు. కార్యక్రమంలో గ్రామస్తుల చేత వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందిన లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సెక్రటేరియట్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

అదే విధంగా లక్కగూడ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సూర్య రావు, సచివాలయం మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


# నేడు శ్రీ సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని అక్కయ్యపాలెంలో గల భగవాన్ సత్యసాయి సేవా సంస్థాన్ రైల్వే ఏరియా కమిటీ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలను గురువారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రైల్వే ఏరియా కమిటీ కన్వీనర్ పి.మోహనరావు మాట్లాడుతూ ఏర్పాట్లన్నీ పూర్తి చేశామన్నారు. గురువారం ఉదయం 4:00 గంటలకు ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తనతో కార్యక్రమం ప్రారంభమై మధ్యాహ్నం 12:00 గంటలకు మహానారాయణ సేవ మరియు భక్తులకు ప్రసాద వితరణ జరుగుతుంది అని తెలిపారు.

పుట్టినరోజు కార్యక్రమం సాయంత్రం 5:00 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమాలన్నీ భగవాన్ శ్రీ బాబా జీ ఆశీస్సులతోనే జరుగుతున్నాయి అని వారు తెలిపారు.

# గ్రానైట్ క్వారీ వలన పొంచి ఉన్న ప్రమాదం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** కవ్వగుంట గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న వీరభద్ర గ్రానైట్ క్వారీ అక్రమ బ్లాస్టింగ్‌ల వలన ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని గ్రామస్తులు భయాందోళనతో జీవిస్తున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు పలువురు సర్పంచ్ దాసరి సూర్య కుమారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన సర్పంచ్ క్వారీ యజమానులకు ఫోన్ ద్వారా అక్రమ బ్లాస్టింగ్, క్వారీ నిర్వహణ వలన గ్రామస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున బ్లాస్టింగులు నిలుపుదల చేయాలని వారిని హెచ్చరించగా, దానికి సరైన సమాధానం రాలేదని సర్పంచి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచి దాసరి సూర్యకుమారి, సచివాలయ కన్వీనర్ దాసరి వరహాలు మాట్లాడుతూ మండలంలో కవగుంట గ్రామ ఉరలోవ కొండపై ఉన్న వీరభద్ర గ్రానైట్ క్వారీ గ్రామానికి అతి సమీపంలో ఉండటం వలన క్వారీ యజమానులు రాత్రి పగలు తేడా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా విపరీతమైన బ్లాస్టింగులు పేల్చడంతో గ్రామంలోని ఇళ్ళు బీటలు వారడం, అలాగే సన్‌షేడ్ మీద ఉన్న చెంబులు మొదలగునవి క్రింద పడటం, ఇంట్లో ఉన్న సామాన్లు అన్ని ఊగిపోవడం వంటివి జరుగుతున్నట్లు తమ దృష్టికి గ్రామ ప్రజలు తీసుకు వచ్చారన్నారు. అలాగే రావికమతం నుంచి ఘాట్ రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారి కావడం వలన రోడ్డు సమీపంలోనే గ్రానైట్ క్వారీ యజమానులు బ్లాస్టింగులు పేల్చడం వలన పాదచారులు, వాహన చోదకులు పేలిన రాళ్లు తమపై పడి ఏ సమయంలో ఏ ప్రమాదాలకు గురవుతామోనని ఆందోళన చెందుతున్నారు. అలాగే గ్రామానికి చెందిన రైతులు సీమసిరి రాజు, సీమసిరి దేములు, వర్నికాన రాజు, బర్నికాన రవణమ్మ, దేవర దేవరాజులమ్మ, దాసరి పెద్దిరాజులు, దాసరి నాగరాజు తదితర రైతుల యొక్క పచ్చని పంట పొలాలు సైతం రాయి రప్పలు, దుమ్ము, ధూళి పడి పంటల పూర్తిగా సర్వనాశనం అవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న గ్రానైట్ క్వారీలను నిలుపుదల చేయాలని అక్రమ బ్లాస్టింగులను తక్షణమే నిలిపివేయాలని క్వారీ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌తో పాటు పలువురు రైతులు గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మైనింగ్, పోలీసు, రెవెన్యూ యంత్రాంగాలు తక్షణమే స్పందించి వారిపైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. గ్రామం మధ్యలో నుంచి ఆర్ అండ్ బి రోడ్డు ఉండడంతో ఈ లారీలు అధిక బరువుని వేసుకొని వెళ్లడంతో తారు రోడ్డు పూర్తిగా శిథిలమై మట్టి రోడ్డు కంటే దారుణంగా మారి పూర్తిగా చెరువులను తలపిస్తున్నా యన్నారు. ఈ గ్రానైట్ క్వారీల వలన అటు రైతులకు, ఇటు గ్రామ ప్రజలకు, పశువులకు ఇబ్బందులు రాగా, రోడ్లు మొత్తం పూర్తిగా సర్వనాశనం అవుతున్నా యన్నారు. గ్రానైట్ క్వారీ యజమానుల నుంచి కొన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పైసలకు కక్కుర్తి పడి వారి పైన చర్యలు తీసుకోవడం లేదని గ్రామ ప్రజలు పలువురు ఆరోపిస్తున్నారు. కాబట్టి ఇప్పుడైనా వారి పైన ఎటువంటి చర్యలైనా తీసుకుంటారో లేక అని ఇది ఒక ప్రశ్నగా మిగిలిపోతుందో చూడాలి అని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా ఈ క్వారీ కార్యాకలాపాలను నిలుపుదల చేయకపోతే చాలా ప్రమాదాలు ముంచు కొచ్చే పరిస్థితి ఉందని పలువురు భావిస్తున్నారు.

# మాజీమంత్రి గురునాధరావు వర్ధంతి సందర్భంగా పేదలకు వస్త్రాల పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక రింగ్ రోడ్డులో ఉన్న వైస్సార్సీపీ కార్యాలయంలో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి దివంగత నేత గుడివాడ గురునాధరావు 22వ వర్ధంతి కార్యక్రమం పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా గుర్నాథరావు చిత్ర పటానికి వైకాపా అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామ రాజు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమం అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు, అనకాపల్లి జిల్లా ఆసుపత్రి డైరెక్టర్ జి.రామమూర్తి, వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, సుంకరమెట్ట సత్యనారాయణ స్వామి దేవాలయ ఛైర్మన్‌లు కే.ఎం.నాయుడు, నుదురుపాటి తాతాజీ, సకలా గోవింద్, జిల్లా ఆసుపత్రి డైరెక్టర్ మునూరి శ్రీను, నూకాంబిక దేవస్థానం డైరెక్టర్లు బుద్ధ రాజు, కొండూరి రవీంద్ర, మల్లవరపు ఈశ్వర రాజు, రాష్ట్ర వైద్య విభాగం కార్యదర్శి బొడ్డేడ నరసింహ మూర్తి, 84 వ వార్డు ఇన్‌చార్జి కోరుకొండ రాఘవ, ఉగ్గిన అప్పారావు, గుండా రమేష్ గుప్తా, జోగిరాజు, కోన ఉమ, పలకా వాసు, మాదురి నాయుడు, కళ్యాణ్, అల్లు త్రినాద్, మహాలక్ష్మి నాయుడు, డొంక సత్య, పిట్టా అప్పలరాజు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి



**వేపాడ/విజయనగరం:** జిల్లా అంతటా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. వేపాడ మండల కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేంద్రీయ ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలైనవని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు.

వేపాడ మండలం ప్రకృతి వ్యవసాయానికి ఎంతో అనువుగా ఉంది. మండలంలోని సుమారు 13 గ్రామాల్లో పూర్తిగా ప్రకృతి వ్యవసాయం జరుగుతోంది. సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయలు, ఆకు కూరలను మండల కేంద్రంలో ప్రతీ సోమవారం ప్రత్యేక కేంద్రం ద్వారా విక్రయిస్తున్నారు. ఈ శిబిరంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆరు రకాల కూరగాయలు, ఆకు కూరలు, ములగ కాడలు, అరటి గెలలు, పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాలు, చిరుధాన్య ఉత్తుత్తులను విక్రయానికి ఉంచారు. ఈ మండలంలో సుమారు 20 సెంట్లలో 365 రోజులూ ఆదాయం వచ్చే విధంగా చేస్తున్న ప్రకృతి వ్యవసాయ నమూనాను కలెక్టర్ తిలకించి, ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. నిరంతరం ఆదాయం వచ్చే ఎ గ్రేడ్ మోడల్ విధానంలో ఎకరానికి ఏడాదికి సుమారు రూ.2లక్షల వరకు ఆదాయం సంపాదించవచ్చునని వ్యవసాయ అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిసిసిబి ఛైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, వ్యవసాయ శాఖాధికారి విటి రామారావు, ఉద్యాన శాఖాధికారి జమదగ్ని, ఏపిసిఎన్ఎఫ్ జిల్లా మేనేజర్ ఆనందరావు, ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, జెడ్‌పిటిసి ఎస్.అప్పలనాయుడు, ఎంపిడిఓ ఎస్‌కెఎన్ పట్నాయక్, తాశిల్దార్ ప్రసన్న కుమార్, సిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి వైయస్సార్ బీమా చెక్కు అందజేసిన రాఘవ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో కోట్నీ వీధికి చెందిన కోట్నీ మహాలక్ష్మి ఇటీవల మృతి చెందడంతో వైయస్సార్ బీమా లక్ష రూపాయలు, ముందుగా అంత్యక్రియలు నిమిత్తం తక్షణ సాయం కింద పదివేల రూపాయల చెక్కులు 84వ వార్డు ఇన్‌చార్జ్ కోరుకొండ రాఘవ బుధవారం గొల్ల వీధి 10వ సచివాలయంలో ఆమె తల్లి సత్యవతికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందిస్తున్నారని, ఇంటిలో ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబం ఇబ్బందులు పడకుండా వైఎస్ఆర్ బీమా ఇచ్చి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదుకుంటున్నారని ఆయన తెలియజేశారు. సచివాలయ సెక్రెటరీ ప్రసాద్, వాలంటరీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేన్సర్ హాస్పిటల్‌కు స్పందన ఫౌండేషన్ చేయూత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం లయిన్స్ కేన్సర్ & జనరల్ హాస్పిటల్లో ఉన్న ఒక గదిని రూ. 1,50,000 విలువతో స్పందన ఫౌండేషన్ సహాయంతో మరమత్తులు చేయించి బుధవారం స్పందన చేయూత ఫౌండేషన్ సీనియర్ మెంబర్ అయిన పి. పార్థసారథి చేతుల మీదుగా ప్రారంభం చేసినట్లు హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ లయిన్ వెలగపూడి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఎప్పుడో కట్టిన హాస్పిటల్ రూము మరమత్తులకు అడిగిన వెంటనే స్పందన ఫౌండేషన్ స్పందించినందుకు ధన్యవాదములు తెలుపుతూ సుదూర ప్రాంతాల నుండి ఇక్కడకు ఎంతో మంది క్యాన్సర్ పేషంట్స్ వచ్చి ట్రీట్మెంట్ తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ ఈపూరీ బుచ్చిరాజు మాట్లాడుతూ పేదలకు మెడికల్ సహాయం, పేద విద్యార్థులకు స్కాలర్షిప్, ఆశ్రమాలకు నిత్యాన్నదానం, గవర్నమెంట్ స్కూల్స్‌కు సహాయం, పెన్షన్స్, గిరిజనులకు సహాయం, శాశ్వత ప్రాజెక్ట్ సహాయం చేస్తూ ఉంటామని అన్నారు. కార్యక్రమంలో సెక్రెటరీ ఆనంద్, మూర్తి, సుధారాణి, నాథ్, గార్గ్, జగ్దేవ్, సత్యప్రకాష్, రమామణి పాల్గొన్నారు.

# యూఎస్‌లో ఉత్తర కొరియా టెకీలు- కిమ్ తెలివే తెలివి!



ప్రపంచ దేశాల ఆంక్షల కారణంగా నార్త్ కొరియాలో నిధులకు కటకట ఏర్పడింది. దీంతో నిధుల కోసం ఆ దేశం వైవిధ్యమైన ప్లాన్ చేసింది. అమెరికాలోని ఒక సైబర్ భద్రతా సంస్థ వద్ద లభించిన పత్రాల ప్రకారం ఈ కీలక విషయం వెల్లడైంది. ఈ విషయం ఇప్పుడు పశ్చిమ దేశాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దీంతో కిమ్ పనులు ఇలానే ఉంటాయనే కామెంట్లు వినిపిస్తున్నాయి!

యుఎస్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్న వేలాది మంది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణులు కొన్నేళ్లుగా తమ వేతనాలలో మిలియన్ల డాలర్లను బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమంలో ఉపయోగించడం కోసం ఉత్తర కొరియాకు రహస్యంగా పంపారని ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్ వెస్టిగేషన్ (ఎఫ్.బి.ఐ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ అధికారులు తెలిపారు.

అమెరికాలోని సెయింట్ లూయిస్‌లోని కంపెనీలతో రిమోట్‌గా పనిచేయడానికి ఉత్తర కొరియా పంపిన, ఒప్పందం చేసుకున్న ఐటి ఉద్యోగులు, ఉద్యోగాలు పొందడానికి తప్పుడు గుర్తింపులను ఉపయోగిస్తున్నారని న్యాయ శాఖ తెలిపింది. వారు సంపాదించిన డబ్బు ఉత్తర కొరియా ఆయుధ కార్యక్రమానికి మళ్లించబడిందని ఎఫ్.బి.ఐ అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా సెయింట్ లూయిస్ ఎఫ్.బి.ఐ కార్యాలయానికి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న ప్రత్యేక ఏజెంట్ జే గ్రీన్ బెర్గ్ మాట్లాడుతూ 'ఏదైనా కంపెనీ ఫ్రీలాన్స్ ఐటి ఉద్యోగులను నియమించుకునే ముందు ఎవరిని నియమించుకుంటున్నారో ధృవీకరించడానికి అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. గుర్తింపులను దాచడం కష్టతరం చేయడానికి రిమోట్ ఐటి ఉద్యోగులతో యజమానులు అదనపు క్రియాశీలక చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేస్తోంది' అని తెలిపారు.

ఈ విధంగా ఉత్తర కొరియా ప్రభుత్వం వేలాది మంది నైపుణ్యం కలిగిన ఐటీ ఉద్యోగులను ప్రధానంగా చైనా, రష్యాలలో నివసించడానికి అమెరికా, ఇతర ప్రాంతాల నుండి ఫ్రీలాన్స్ రిమోట్ ఉద్యోగులుగా నియమించుకునే లక్ష్యంతో వారిని పంపించిందని కోర్టుకు సమర్పించిన పత్రాల్లో ఆరోపించారు! ఉత్తర కొరియా ఆయుధ కార్యక్రమాలకు ప్రయోజనం చేకూర్చడానికి ఈ ఐటీ ఉద్యోగులు తమ వేతనాలలో సంవత్సరానికి మిలియన్ల డాలర్లను సంపాదించారని వెల్లడించింది.

ఇక, కొన్ని సందర్భాల్లో ఉత్తర కొరియా ఉద్యోగులు కంప్యూటర్ నెట్‌వర్క్‌లలోకి చొరబడ్డారని, వారిని నియమించుకున్న కంపెనీల నుండి సమాచారాన్ని దొంగిలించారని న్యాయశాఖ తెలిపింది. భవిష్యత్తులో హ్యాకింగ్, దోపిడీ పథకాలకు కూడా వారు యాక్సెస్‌ను కొనసాగించారని ఏజెన్సీ తెలిపింది. ఉత్తర కొరియా టెకీలు తమ ఇంటి వైఫై కనెక్షన్‌లను ప్రత్యేకంగా తీసుకోకుండా అమెరికన్లకు చెందినవాటిని కొంత సొమ్ము చెల్లించి వాడుతున్నారని, ఇలా వారు యూఎస్‌లో పనిచేస్తున్నట్లు తెలియకుండా ఉండటానికి వివిధ పద్ధతులను ఉపయోగించారని గ్రీన్ బర్గ్ వెల్లడించారు.

# బాదంపహార్ రైల్వే స్టేషన్ నుండి మూడు కొత్త రైళ్లను జెండా ఊపి ప్రారంభించిన గౌరవ రాష్ట్రపతి



గౌరవ భారత రాష్ట్రపతి, ద్రౌపది ముర్ము ఒడిశాలోని బాదంపహార్ రైల్వే స్టేషన్ నుండి 21 నవంబర్, 2023న మూడు కొత్త మెము రైళ్లను బాదంపహార్ - టాటానగర్, బాదంపహార్ - రూర్కెలా వీక్లీ ఎక్స్‌ప్రెస్ మరియు బాదంపహార్ - షాలిమార్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లను జెండా ఊపి ప్రారంభించారు. అదే విధంగా ఆమె కొత్త రాయంగ్‌పూర్ పోస్టల్ డివిజన్‌ను కూడా వర్చువల్‌గా ప్రారంభించారు.




దీంతోపాటు రాయంగ్‌పూర్ పోస్టల్ డివిజన్ యొక్క స్మారక ప్రత్యేక కవర్ విడుదల చేసారు. ఈ సందర్భంగా బాదంపహార్ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ 'ఏ ప్రాంతమైనా అభివృద్ధి అనేది ఆ ప్రాంతం కనెక్టివిటీపై ఆధారపడి ఉంటుందని అన్నారు. అది రైలు, రోడ్లు లేదా తపాలా సేవలు ఇలా ఏవైనా కావొచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ సేవలన్నీ ప్రజల జీవితాలను మరింత సులభతరం చేస్తాయన్నారు. మంగళవారం ప్రారంభించిన మూడు రైళ్లు జార్ఖండ్ మరియు పశ్చిమ బెంగాల్ వంటి పొరుగు రాష్ట్రాలకు ప్రయాణించడానికి స్థానికులకు ఎంతో సహాయపడతాయని ఆమె అన్నారు. ఒడిశాలోని పారిశ్రామిక పట్టణం రూర్కెలాను సందర్శించడంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగదని ఆమె తెలిపారు.

సెల్‌ఫోన్‌లు, కొరియర్ సేవల ట్రెండ్ పెరుగుతున్నప్పటికీ ఇండియా పోస్ట్ తన ఔచిత్యాన్ని కోల్పోలేదని రాష్ట్రపతి అన్నారు. రాయంగ్‌పూర్‌లో కొత్త పోస్టల్ డివిజన్ ప్రారంభోత్సవం ఈ ప్రాంతానికి ఒక ముఖ్యమైన కార్యక్రమని, ఈ ప్రాంత ప్రజలు ఇప్పుడు తపాలా సేవలను సులభంగా పొందగలుగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు.

గిరిజన వర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతున్నదని గౌరవ రాష్ట్రపతి తెలిపారు. 2013-14 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌తో పోలిస్తే ప్రస్తుత బడ్జెట్‌లో దాదాపు మూడు రెట్లు పెరిగాయని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి లేకుండా సమ్మిళిత అభివృద్ధి అసంపూర్ణమని అన్నారు. అందుకే గిరిజన సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గిరిజన యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్వీయ అభివృద్ధికి సొంత ప్రయత్నం కూడా అవసరమని ఉద్ఘాటించారు. యువత తమ జీవితంలో ముందుకు సాగేందుకు ప్రయత్నిస్తూనే ఉండాలి అని అన్నారు.

పీవీటీజీల అభివృద్ధికి ప్రభుత్వం ఈ ఏడాది జనజాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా పీఎం జన్మన్ (పీఎం-జంజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్)ను ప్రారంభించిందని రాష్ట్రపతి తెలిపారు. గిరిజన సోదర సోదరీమణుల ప్రగతికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని అన్నారు. ఈ అమృత్‌కాల్ కార్యక్రమం ప్రజలను అభివృద్ధితో అనుసంధానం చేస్తుందని మరియు అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క లక్ష్యాన్ని సాధించడంలో కూడా ఇది ఎంతో సహాయపడుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం గౌరవ రాష్ట్రపతి బాదంపహార్ - షాలిమార్ ఎక్స్‌ప్రెస్‌లో బదంపహార్ నుండి రాయిరంగపు వరకు ప్రయాణించారు.

# కోవిడ్ వ్యాక్సిన్‌తో ఆ ముప్పు రాదు: ఐసీఎంఆర్ కీలక అధ్యయనం

**న్యూఢిల్లీ:** కొవిడ్ 19 వ్యాక్సిన్ వినియోగంపై భారత వైద్య పరిశోధన మండలి కీలక ప్రకటన చేసింది. యువతలో ఆకస్మిక మరణాల ముప్పును పెంచదని ఐసీఎంఆర్ అధ్యయనంలో తేలింది. ఈ మేరకు ఐసీఎంఆర్ అధ్యయనానికి సంబంధించిన నివేదిక ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్‌లో ప్రచురితమైంది. కనీసం ఒక డోసు వ్యాక్సిన్ తీసుకున్నా ఆకస్మిక మరణం ముప్పు తగ్గుతుందని ఐసీఎంఆర్ అధ్యయనం తేల్చింది.

యువతలో ఆకస్మిక మరణాలకు గల కారణాలను విశ్లేషించేందుకు 2021 అక్టోబర్ 1 నుంచి 2023 మార్చి 31 మధ్య కాలంలో ఐసీఎంఆర్ ఒక అధ్యయనాన్ని చేపట్టింది. దీని కోసం ఆకస్మికంగా మరణించిన 18-45 ఏళ్ల వయసు వ్యక్తుల కేసులను అధ్యయనం చేసింది. ఇందులో భాగంగా 729 కేసులు, 2916 కంట్రోల్ కేసులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించింది. ఈ అధ్యయనంలో రెండు డోసుల వ్యాక్సిన్ తీసుకున్న వారిలో ఆకస్మిక మరణాల ముప్పు తక్కువగా ఉందని పేర్కొంది.

కనీసం ఒక డోసు వ్యాక్సిన్ తీసుకున్నా ఈ ముప్పు తగ్గుతుందని నివేదికలో వెల్లడించింది. ఈ ఆకస్మిక మరణాలకు ధూమపానం, తీవ్ర శ్రమ, మరణించడానికి 48 గంటల ముందు మద్యం సేవించడం, మత్తు పదార్థాల వినియోగం వంటి వాటితోపాటు కొవిడ్ చికిత్స తర్వాత జీవనశైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లు వంటివి కూడా కారణాలు కావొచ్చని వివరించింది.



**ఆకస్మిక మరణాలపై ఐసీఎంఆర్ అధ్యయనం**

ఇటీవల గుజరాత్‌లో జరిగిన ప్రపంచ సంప్రదాయ ఔషధ సదస్సులో ఆకస్మిక మరణాలపై ఐసీఎంఆర్ రెండు అధ్యయనాలను చేస్తోందని ఆ సంస్థ డైరెక్టర్ రాజీవ్ బహల్ తెలిపారు. ఐసీఎంఆర్ - 50 పోస్టుమార్టం నివేదికలపై అధ్యయనం చేసిందని, మరో 100 నివేదికలను పరిశీలించనున్నట్లు తెలిపారు. ఇది కొవిడ్ 19 వ్యాప్తి పరిణామాలను అర్థం చేసుకోవడంలో సహాయపడుతుందని, ఇతర మరణాలను నిరోధించే అవకాశం ఉందని వెల్లడించారు.

ఐసీఎంఆర్ మొదటి అధ్యయనంలో భాగంగా కరోనా తర్వాత ఆకస్మికంగా చనిపోయిన వారి శరీరాల్లో ఏదైనా మార్పులు జరిగాయా? అని పరిశీలిస్తోంది. ఆకస్మికంగా గుండె లేదా ఊపిరితిత్తుల వైఫల్యాల వల్లే అధిక మరణాలు సంభవిస్తున్న నేపథ్యంలో వీటిపై దృష్టి సారిస్తున్నట్లు బహల్ పేర్కొన్నారు.

# అన్ని హంగులతో పూర్తికానున్న శాంతి పార్కు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలకు, ఆహ్లాదాన్ని, ఉల్లాసాన్ని కలిగించే విధంగా సర్వాంగ సుందరంగా శారదా నది ఒడ్డున శాంతి పార్కును త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకు రానున్నారు. ఈ పార్కు అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు తన ఎంపీ లాడ్స్ నిధులు ఇప్పటికే 10 లక్షలు విడుదల చేసి మౌలిక సదుపాయల కల్పనకు పనులు ప్రారంభించడం జరిగింది. అదే విధంగా స్థానిక కార్పొరేటర్ మందపాటి జానకి రామరాజు, మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో కలసి జీవీఎంసీ కమిషనర్‌కి అదనపు నిధులతో ఒక మోడల్ పార్క్‌గా అభివృద్ధి చేయమని తెలపడం జరిగింది. వెనువెంటనే స్పందించిన జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ 49. 83 లక్షల నిధులు విడుదలచేసి టెండర్లు పిలిచినందుకు తన ఆనందాన్ని ఎంపీ సత్యవతి వ్యక్తపరిచారు. సుమారు 45 రోజులలో పనులు పూర్తయ్యి పూర్తిస్థాయిలో పట్టణ ప్రజలకు అందుబాటులోకి రానున్నది అని తెలిపారు. సీటింగ్ అమరిక, ఫ్లోరింగ్ మరియు భూమితో ఓపెన్ ఎయిర్ యాంఫీ థియేటర్ నిర్మాణం జివిఎంసిలోని అనకాపల్లి ఏరియాలోని వార్డు నెం.82లోని శాంతి పార్కులో ప్రాంగణంలో స్కేపింగ్ మొదలైనవి 12.50 లక్షలు జివిఎంసిలోని అనకాపల్లి ఏరియాలోని వార్డ్ నెం.82లో శాంతి పార్కులో పిల్లలకు ఆట పరికరాలను అందించడం మరియు ప్రస్తుతం ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలను తొలగించడం మరియు రీఫిక్సింగ్ చేయడం 19.05 లక్షలు జివిఎంసిలోని అనకాపల్లి ఏరియాలోని వార్డ్ నెం.82లో శాంతి పార్కులో పేవర్‌ను అవసరమైన స్థాయికి గ్రావెల్ నింపడం మరియు ఇప్పటికే ఉన్న ఫౌంటైన్ మరియు ల్యాండ్ స్కేపింగ్ పనులను పునరుద్ధరించడం ద్వారా పార్క్ లోపల సైట్ అభివృద్ధి పనులను అందించడం కోసం 18.28 లక్షల రూపాయలు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణం)

**పదియవ రోజు పారాయణము**

**ఏకోనవింశాధ్యాయము**

**జ్ఞానసిద్ధ ఉవాచః** వేదవేత్తల చేత-వేదవేద్యునిగానూ, వేదాంత స్థితునిగానూ, రహస్యమైనవాని గానూ, అద్వితీయుని గానూ కీర్తింపబడే వాడా! సూర్యచంద్ర శివబ్రహ్మాదుల చేతా - మహారాజాధి రాజుల చేతా స్తుతింపబడే రమణీయ పాదపద్మాలు గలవాడా! నీకు నమస్కారము. పంచభూతాలూ, సృష్టి సంభూతాలైన సమస్త చరచరాలూ కూడా నీ విభూతులే అయి వున్నాయి. శివ సేవిత చరణా! నువ్వు పరమము కంటేను పరముడవు. నువ్వే సర్వాధికారివి. స్థావర జంగమరూపమైన సమస్త ప్రపంచమూ కూడా దానికి కారణ బీజమైన మాయతో సహా నీయందే ప్రస్ఫుటమవుతోంది. సృష్ట్యాదినీ, మధ్యలోనూ, తదంతమున కూడా ప్రపంచమంతా నువ్వే నిండి వుంటావు. భక్ష్య, భోజ్య, చోష్య, లేహ్య రూప చతుర్విధాన్న రూపుడవూ, యజ్ఞ స్వరూపుడవు కూడా నీవే. అమృతమయమూ, పరమ సుఖప్రదమూ అయిన నీ సచ్చిదానంద రూప సంస్మరణ మాత్రము చేతనే ఈ సంసారము సమస్తమూ 'వెన్నెట్లో సముద్రములా' భాసిస్తోంది. హే ఆనందసాగారా! ఈశ్వరా! జ్ఞాన స్వరూపా! సమస్తానికీ ఆధారమూ, సకల పురాణసారమూ కూడా నీవే అయి ఉన్నావు. ఈ విశ్వము సమస్తము నీ వల్లనే జనించి - తిరిగి నీ యందే లయిస్తూ వుంది. ప్రాణులందరి హృదయాలలోనూ ఉండే వాడినీ, ఆత్మవాచ్యుడవూ, అఖిలవంద్యుడవు. మనోవాగ గోచరుడవూ అయిన నువ్వు - కేవలము మాంసమయాలైన భౌతిక నేత్రాలకు కనిపించవు గదా తండ్రీ! ఓ కృష్ణా! ఈశ్వరా! నారాయణా! నీకు నమస్కారము. నీ ఈ దర్శన ఫలముతో నన్ను ధన్యుని చెయ్యి. దయామతివై నన్ను నిత్యమూ పరిపాలించు. జగదేక పూజ్యుడవైన నీకు మ్రొక్కడం వలన - నా జన్మకు సాఫల్యాన్ని అనుగ్రహించు దాతవు. నేతవు. కృపాసముద్రుడవూ అయిన నీవు సంసార సాగరములో సంకటాల పాలవుతున్న నన్ను సముద్ధరించు.

హే శుద్ధచరితా! ముకుందా! త్రిలోకనాథా! త్రిలోక వాసీ! అనంతా! ఆదికారణా! పరమాత్మా! పరమహంసపతీ! పూర్ణాత్మా! గుణతీతా! గురూ! దయామయా విష్ణో! నీకు నమస్కారము. నిత్యానంద సుధాబ్ధి వాసీ! స్వర్గాపవర్గ ప్రదా! అభేదా! తేజోమయా! సాధు హృత్పద్మ స్థితా! ఆత్మారామా! దేవదేవేశా! గోవిందా! నీకిదే నమస్కారము. సృష్టి స్థితి లయకరా! వైకుంఠవాసా! బుద్ధిమంతులైన వారు ఏనీ పాదాలయందలి భక్తియనే పడవ చేత సంసార సాగరాన్ని తరించి నీ సారూప్యాన్ని పొందగలుగుతున్నారో, అటు వంటి తేజస్స్వరూపాలైన నీ పాదాలకివే నా ప్రణామాలు.



వేదాల చేత గాని, శాస్త్రతర్క పురాణ నీతి కావ్యాదుల చేతగాని మానవులు నిన్ను దర్శించ లేరు. నీ పాద సేవ, భక్తి అనే అంజనాలను ధరించ గలిగిన వాళ్లు మాత్రమే నీ రూపాన్ని భావించగలిగి, ఆత్మస్వరూపునిగా గుర్తించి తరించ గలుగుతున్నారు. ప్రహ్లాద, ధ్రువ, మార్కండేయ, విభీషణ, ఉద్ధవ, గజేంద్రాది భక్తకోటులను రక్షించిన నీ నామస్మరణ మాత్రము చేతనే సమస్త పాపాలూ నశించి పోతున్నాయి. ఓ కేశవా! నారాయణా! గోవిందా! విష్ణో! మధుసూదనా! త్రివిక్రమా! వామనా! శ్రీధరా! హృషీకేశా! పద్మనాభా! దామోదరా! సంకర్షణా! వాసుదేవా! నీకు నమస్కారము. నన్ను రక్షించు.

ఈ విధంగా తెరపిలేని పారవశ్యంతో తనను స్తుతిస్తున్న జ్ఞానసిద్ధుణ్ని చిరునవ్వుతో చూస్తూ "జ్ఞానసిద్ధా! నీ స్తోత్రానికి నేను సంతోష భరితుడనయ్యాను. ఏమి వరం కావాలో కోరుకో' అన్నాడు విష్ణుమూర్తి. 'హే జగన్నాథా! నీకు నాయందు అనుగ్రహమే వున్నట్లయితే, నాకు సాలోక్యాన్ని (వైకుంఠం) ప్రసాదించు'మని కోరాడు జ్ఞానసిద్ధుడు. 'తథాస్తు' అని దీవించి తార్క్ష్య వాహనుడైన శ్రీహరి ఇలా చెప్పసాగాడు. 'జ్ఞానసిద్ధా! నీ కోరిక నెరవేరుతుంది. కాని, అత్యంత దురాత్ములతో నిండిపోతూన్న ఈ నరలోకములో - మహాపాపాత్ములు సైతము సులువుగా తరించే సూత్రాన్ని చెబుతున్నాను విను. సత్పురుషా! నేను ప్రతీ ఆషాఢ శుద్ధ దశమినాడూ, లక్ష్మీసమేతుడనై పాలసముద్రములో పవళించి కార్తీకశుద్ధ ద్వాదశినాడు మేల్కొంటాను. నాకు నిద్రాసుఖాన్నిచ్చే ఈ నాలుగు నెలలూ ఎవరైతే సద్వ్రతాలను ఆచరిస్తారో, వారు విగతపాపులై నా సాన్నిధ్యాన్ని పొందుతారు. విజ్ఞులూ, వైష్ణవులూ అయిన నీవూ, నీ సహవ్రతులూ కూడా నేను చెప్పిన చాతుర్మాస్య వ్రతాచరణను చేయుడు. చాతుర్మాస్య వ్రతాచరణ శూన్యులైన వాళ్లు బ్రహ్మహత్యా పాతక ఫలానని పొందుతారని తెలుసుకోండి. నిజానికి నాకు నిద్ర-మెలకువ కల అనే అవస్థాత్రయ మేదీ లేదు. నేను వానికి అతీతుడను. అయినా నా భక్తులను పరీక్షించటానికి నేనలా నిద్రామిషతో జగన్నాటక రంగాన్ని చూస్తూంటానని గుర్తించు. చాతుర్మాస్యాన్నే కాకుండా నీవు నాపై చేసిన స్తోత్రాన్ని త్రికాలములందూ పఠించే వాళ్లు కూడా తరిస్తారు. వీటిని లోకంలో ప్రచారం చేసి లోకోపకారానికి నడుం కట్టు' ఈ విధంగా చెప్పి, ఆదినారాయణుడు లక్ష్మీసమేతుడై ఆషాఢశుక్ల దశమినాడు పాలసముద్రాన్ని చేరి శేషతల్పముపై శయనించాడు.

**అంగీరస ఉవాచ:** ఓయీ! నీవడిగిన చాతుర్మాస్య వ్రత మహిమ ఇది. దురాత్ములైనా - పాపులైనా సరే హరిపరాయణులై ఈ చాతుర్మాస్య వ్రతాచరణ చేసే బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శూద్ర, స్త్రీ జాతుల వారందరూ కూడా తరించి తీరుతారు. ఈ వ్రతాన్ని చేయని వాళ్లు గో గోత్రహత్యా ఫలాన్నీ, కోటిజన్మలు సురాపానము చేసిన పాపాన్నీ పొందుతారు. శ్రద్ధాభక్తులతో ఆచరించే వాళ్లు వంద యజ్ఞాలు చేసిన ఫలాన్నీ, అంత్యంలో విష్ణులోకాన్నీ పొందుతారు.

**ఏకోన వింశోధ్యాయ స్సమాప్తః (పందొమ్మిదవ అధ్యాయము)**

**వింశాధ్యాయము**

**జనకుని కోరికపై వశిష్ఠుడు ఇంకా ఇలా చెప్పసాగాడు;** ఓ మిథిలారాజ్య ధౌరేయా! ఈ కార్తీక మహాత్మ్యమును గురించి అత్ర్యగస్త్యమునుల నడుమ జరిగిన సంవాదమును తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఒకనాడు అత్రిమహాముని, అగస్త్యుని చూసి 'కుంభ సంభవా! లోక త్రయోపకారము కోసము కార్తీక మహాత్మ్య బోధకమైన ఒకానొక హరిగాథను వినిపిస్తాను విను. వేదముతో సమానమైన శాస్త్రము గాని, ఆరోగ్యానికి యీడైన ఆనందముగాని, హరికి సాటియైన దైవముగాని, కార్తీకముతో సమానమైన నెలకాని లేవయ్యా! కార్తీక స్నాన, దీపదానాలూ, విష్వర్చనల వలన సమస్త వాంఛలూ సమకూరుతాయి. ముఖ్యముగా కలియుగ ప్రాణులు కేవలము విష్ణుభక్తి వలన మాత్రమే విజయ వివేక విజ్ఞాన యశోధన ప్రతిష్ఠాన సంపత్తులను పొందగలుగుతారు. ఇందుకు సాక్షిభూతముగా పురంజయుని ఇతిహాసాన్ని చెబుతాను.

**పురంజయోపాఖ్యానము**

త్రేతాయుగంలో, సూర్యవంశ క్షత్రియుడైన పురంజయుడనే వాడు అయోధ్యను పరిపాలించే వాడు. సర్వశాస్త్రవిదుడు, ధర్మజ్ఞుడూ అయిన ఆ రాజు అత్యధికమైన ఐశ్వర్యము కలగడంతో అహంకరించిన వాడై బ్రాహ్మణ, ద్వేషి, దేవ బ్రాహ్మణ భూహర్త, సత్య శౌచ విహీనుడూ, దుష్టపరాక్రమ యుక్తుడూ, దుర్మార్గవర్తనుడూ అయి ప్రవర్తింపసాగాడు. తద్వారా అతని ధర్మబలము నశించడంతో, సామంతులైన కాంభోజ కురుజాదులు అనేక మంది ఏకమై చతురంగ బలాలతో వచ్చి అయోధ్యను చుట్టి ముట్టడించారు. ఈ వార్త తెలిసిన పురంజయుడు కూడా బలమదయుక్తుడై శత్రువులతో తలపడేందుకు సిద్ధమయ్యాడు. పెద్ద పెద్ద చక్రాలున్నదీ, ప్రకాశించేది, జెండాతో అలంకరించ బడినదీ, ధనుర్బాణాదిక శస్త్రాస్త్రాలతో సంపన్నమైనదీ, అనేక యుద్ధాలలో విజయం సాధించినది, చక్కటి గుర్రాలు పూన్చినదీ, తమ సూర్యవంశాన్వయమైనదీ అయిన రథాన్నధిరోహించి రథ, గజ, తురగ పదాతులు అనబడే నాలుగు రకాల బలముతో నగరము నుండి వెలువడి చుట్టుముట్టిన శత్రు సైన్యములపై విరుచుకు పడ్డాడు.

**ఏవం శ్రీస్కాంద పురాణాంతర్గత కార్తీక మహాత్మ్యే ఏకోనవింశతి, వింశతి అధ్యాయౌ, (పందొమ్మిది-ఇరవై అధ్యాయములు**

**పదియన (దశమ దిన) నాటి పారాయణము సమాప్తము.**

## ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో ........!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)



సెల్ : 8522825622 నూకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

13. స్కిల్ ఇండియా మిషన్, 14. శ్రమేవ జయతే యోజన, 15. డిజిటల్ ఇండియా మిషన్, 16. నమామి గంగే యోజన, 17. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, 18. భారత్ మాల, 19. సాగర్ మాల, 20. గ్రామీణ రోడ్ సడక్ యోజన.

ఎన్ని పనులు చేపట్టినా, ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా ఏ ఒక్క పథకానికి తనపేరుకానీ, తన కుటుంబ సభ్యుల పేర్లుకానీ, పార్టీ నాయకుల పేర్లు కానీ పెట్టుకొని వారి స్వంత భజన చేసుకోకుండా, ప్రజాధనాన్ని వారి ప్రచారం కోసం, పార్టీ ప్రచారం కోసం వాడుకోకుండా మోడీ ప్రభుత్వం ఆదర్శవంతమైన పాలనను అందిస్తోంది.

అలాగే విశిష్ఠ, వినూత్న పథకాలతో దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి భారతీయజనతా పార్టీ ప్రభుత్వం కేంద్రంలో శతవిధాలా పనిచేస్తోంది.

ఈ విషయాలను ప్రతీపౌరుడు తెలుసుకొని, అవగాహన చేసుకున్నప్పుడే దేశంలో జరిగే మార్పులను, మిగిలిన పార్టీల ప్రభుత్వాలకు, భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాలను అర్థం చేసుకోగలరు.

దేశంకోసం, ధర్మం కోసం, అభివృద్ధికోసం, సంవృద్ధికోసం, అంత్యోదయ కోసం, భవిష్యత్ కోసం తిరిగి కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలోని జాతీయవాద భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తిరిగి ఏర్పడవలసిన అవసరం ఎంతైనా వుంది. అప్పుడు మాత్రమే సుస్థిరత, అభివృద్ధి, అవినీతి రహిత పాలన దేశానికి లభిస్తుంది. అంతేకాని ప్రాంతీయ పార్టీల కూటములు, అంతర్జాతీయ పార్టీలు అధికారంలోకి వస్తే అంతా అంధకారమే.

దేశభక్తి ఉన్నవారు, దేశాభిద్ధిని కోరుకునేవారు తప్పక జాతీయవాద, జాతీయ పార్టీని సమర్థించి గెలిపించుకోవాలి.

మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి బలం లేదు కదా అని ఓట్లు వేయడం మానేస్తే, ఎప్పటికీ ఈ రాష్ట్ర భవిష్యత్తు, మన భవిష్యత్తు ఇలాగే ఉంటుంది.

మనం ఒకరిని గెలిపించడానికో, ఓడించడానికో ఓట్లు వేయడం లేదు. మన మద్దతు దేనికో తెలియజేయడానికి ఓటు వేస్తున్నాం. ఈ సంఖ్యా బలం పెరిగితే అధికారం వస్తుంది. అప్పుడు పరిపాలన చూడండి. తేడా చూడండి.

(సమాప్తం)

# ఢిల్లీలో పెరిగిన విషవాయువుల తీవ్రత



ఢిల్లీని కాలుష్యం వెంటాడుతూనే ఉంది. అసలే చలికాలం దట్టమైన పొగమంచు కమ్మేస్తుంది. దీనికి తోడు చుట్టుపక్కల నుంచి వస్తున్న విషవాయువులు ఢిల్లీ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరో మూడు, నాలుగు రోజులు పరిస్థితి ఇలాగే కొనసాగే అవకాశం ఉందంటున్నారు వాతావరణ నిపుణులు. మొన్నటి వరకూ వాయువుల వేగంతో పాటూ గాలి దిశ మార్పుతో కొంత వరకూ ఉపశమనం లభించింది. దీంతో కాలుష్యతీవ్రత కొంత మేర తగ్గిందని భావించారు స్థానికులు. దీంతో అధికారులు కొన్నింటిపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేశారు.

ప్రస్తుతం గాలిలో ఉధృతి ఏర్పడి అది కాలుష్యానికి కారణం అవుతోంది. తద్వారా విజిబులిటీ సమస్య తీవ్రంగా మారింది. ఢిల్లీలోని ఐదు ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400కు పైగా నమోదైంది. మధ్యాహ్నం 2గంటలకే రహదారులు కనిపించకుండా మసగగా మారిపోయాయి. దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో సూర్యరశ్మి బలహీనంగా మారింది. సాధారణంగా 2వేల మీటర్ల వరకూ కనిపించే రహదారి ప్రస్తుతం 1000 నుంచి 1500 మీటర్ల పరిధిలోనే కనిపిస్తోంది. దీనిపై స్పందించిన సెంట్రల్ పొల్యూషన్ బోర్డు కొన్ని కీలక అంశాలను వెల్లడించింది.

సాధారణం కంటే ఒక డిగ్రీ ఉష్ణోగ్రత తక్కువగా నమోదైనట్లు ప్రకటించింది. నిన్న దేశ రాజధాని ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రత 26.2 డిగ్రీలు కాగా కనిష్ట ఉష్ణోగ్రత 11.5గా నమోదైనట్లు వెల్లడించింది. గాలిలో తేమ భారీగా పడిపోయింది. రెండు రోజుల క్రితం 95శాతం ఉండగా నిన్న 56శాతం ఉన్నట్లు పేర్కొంది. చుట్టుపక్కల నెలకొన్న పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం, దట్టమైన పొగ కారణంగా మరిన్ని రోజులు పరిస్థితి ఇలాగే కొనసాగవచ్చని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. అప్పుడప్పుడూ వేడి నీళ్లతో ఆవిరి పట్టుకొవడం వల్ల శ్వాస సంబంధిత వ్యాధులు తలెత్తకుండా కాపాడుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

# ప్రజలకు సేవచేసే రఘునందన్ రావును గెలిపించండి: దుబ్బాకలో మంద కృష్ణ మాదిగ



ప్రజలకు సేవ చేసే రఘునందన్ రావును ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం దుబ్బాక పట్టణంలో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా ఆయన రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదని, ఏ కులానికీ వ్యతిరేకం కాదన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చెప్పిన ప్రకారం తన జాతి అభివృద్ధి కోసం పోరాడుతున్నానని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య పోరాటం జరుగుతోందని, ఎవరు సరైన వారో నిర్ణయించుకునే అవకాశం ఓటర్లకు ఉందని గుర్తు చేశారు.

అయితే మహిళలకు రిజర్వేషన్ ఇచ్చి చట్టసభల్లోకి పంపుతానని చెప్పిన ఘనత ప్రధాని నరేంద్రమోదీదే అన్నారు. మహిళల కోసం రాజీనామా చేసింది అంబేడ్కర్ అయితే... వారికి రిజర్వేషన్లు మోదీ ఘనత అన్నారు. సామాజిక న్యాయం అనే మాట వింటే కేసీఆర్‌కు, కాంగ్రెస్ పార్టీకి నచ్చదని మండిపడ్డారు. ప్రధాని నరేంద్రమోదీతో మాత్రమే సామాజిక న్యాయం జరుగుతుందని వ్యాఖ్యానించారు. సేవ చేసే రఘునందన్ రావును గెలిపించి అభివృద్ధి పనులు చేసుకోవాలని సూచించారు.

# పిల్లలకు పాఠాలు చెప్పిన ఎంపీపీ సూరిబాబు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలంలో గల మార్టురు అంగనవాడి కేంద్రాన్ని, జిల్లా పరిషత్ హై స్కూల్‌ను మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు బుధవారం సందర్శించారు. ముందుగా అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి అక్కడ రికార్డులను, స్టాక్ రిజిస్టర్‌ను, స్టాక్‌ను పరిశీలించారు. చిన్నపిల్లలతో కాసేపు రైమ్స్ పుస్తకాల్లో ఉన్న కంటెంటును చూపించి వాళ్ళ దగ్గర నుంచి సమాధానం రాబట్టారు. అంగన్వాడీ టీచర్ తన బాధ్యతను సరిగ్గా నిర్వహించనందుకు అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే జడ్పీ హైస్కూల్ నందు కాసేపు ఉపాధ్యాయునిగా మారి టెన్త్ క్లాస్ పిల్లలను లెక్కలు, ఫిజిక్స్ మీద ప్రశ్నలు వేసి వాళ్ళ దగ్గర నుంచి సమాధానం రాబట్టారు. విద్య కోసం ప్రభుత్వం చాలా వెచ్చిస్తోందని, ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు మరింత శ్రద్ధతో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు .అలాగే మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా అక్కడ వంటకాలు రుచి చూసి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరణం నాయుడు, ఏఎంసీ డైరెక్టర్ ఓమ్మి మధుబాబు, కరణం కృష్ణ, వ్యవసాయ సలహా మండలి పాల్నాటి కాసుబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ చేతిలో గాంధీ భవన్ రిమోట్: అసదుద్దీన్ ఓవైసీ



నాంపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ రిమోట్ ఇప్పుడు ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ చేతిలో ఉందని మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కారణంగానే కేంద్రంలో బీజేపీ వరుసగా గెలుస్తూ వస్తోందని విమర్శించారు. బీజేపీ గెలుపుకు కాంగ్రెస్ తనను బాధ్యుడిగా చెబుతోందని, కానీ ఆ పార్టీ విజయం సాధిస్తే తాను ఎలా బాధ్యుడిని అవుతాను? అని ప్రశ్నించారు. సోషల్ మీడియాలోనూ కాంగ్రెస్ తనపై దుష్ప్రచారం చేస్తోందన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాజకీయ జీవితం ఆరెస్సెస్‌తోనే ప్రారంభమైందని గుర్తు చేశారు. అందుకే ఇప్పుడు గాంధీ భవన్ రిమోట్ మోహన్ భగవత్ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు. ఎవరు ఎన్ని చెప్పినా బీజేపీతో తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలబెట్టిన చోట మజ్లిస్ పార్టీ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఈసారి బలమైన అభ్యర్థిని బరిలోకి దింపామన్నారు. తమ ఏడు స్థానాలను కైవసం చేసుకుంటామని తెలిపారు

# మత్స్యకారులను పరామర్శించిన మోపిదేవి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాజ్యసభ సభ్యులు, మత్స్యకార నాయకులు మోపిదేవి వెంకటరమణ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్ని ప్రమాదానికి గురై బోట్లను కోల్పోయిన మత్సకారులను పరామర్శించారు. అనంతరం ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి వివరాలు తెలుకొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి బోటు ఎంత విలువ చేస్తే అందులో 80 శాతం ప్రభుత్వం చెల్లించేలా ఆదేశాలు ఇచ్చారన్నారు. పాక్షికంగా దెబ్బ తిన్న బోటు యజమానులకు మేలు జరుగుతుందన్నారు. పరిహారం త్వరగా అందేలా కృషి చేస్తామన్నారు.

మత్సకారుల కష్టాలను తెలుసు కోవాలని సీఎం పంపించారని, అందుకే వచ్చానని, కేవలం పరిహారం మాత్రమే కాదు ఇతర సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రమాదానికి కారకులయిన వారిపై చర్యలు తీసుకుం టామన్నారు. మోపిదేవి తోపాటు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ మత్సకార చైర్మన్ కోలా గురువులు పాల్గొన్నారు.

# నాటుసారా పట్టివేత

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రావికమతం మండలం పోలీస్ స్టేషన్ పరిధి పిల్లవాని పాలెం గ్రామంలో నాటు సారా తరలిస్తునట్టు రావికమతం పోలీస్‌వారికి కచ్చితమైన సమాచారం అందడంతో దాడులు చేయగా యన్నంశెట్టి రాము అనే వ్యక్తి నుండి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని అతని పై కేస్ నమోదు చేసినట్టు రావికమతం ఎస్ ఐ ఉమా మహేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా అమ్మినా, తయారు చేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

# ఘనంగా మాజీ మంత్రి గురునాధరావు వర్థంతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని తగరంపూడిలో మాజీ మంత్రి, దివంగత నేత గుడివాడ గుర్నాథ్ రావు వర్థంతి కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా గురునాధరావు విగ్రహానికి పూలమాలవేసి అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అయిత ఆనంద రాము, సర్పంచ్ యాదగిరి అప్పారావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ యనంశెట్టి శ్రీనివాసరావు, యాదగిరి రామచంద్రరావు, వెంకుపాలెం సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు, గ్రామ విఆర్పి గ్రామ వార్డ్ మెంబర్స్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంత ఆత్మవంచన అవసరమా పురందేశ్వరి - చిన్నమ్మే టార్గెట్ : సాయిరెడ్డి



వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇటీవల కాలంలో పురందేశ్వరిని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఒకప్పుడు చంద్రబాబును, లోకేష్‌ను టార్గెట్ చేసి నిత్యం తనదైన శైలిలో సెటైర్లు వేసిన విజయసాయిరెడ్డి ఇటీవల కాలంలో చిన్నమ్మను తెగ ఫోకస్ చేస్తున్నారు. జైల్లో ఉన్న చంద్రబాబు కోసం పురందేశ్వరి ఢిల్లీలో లోకేష్‌తో కలిసి అమిత్ షాను కలవడంతో ఆమెపై మాటలదాడి పెంచిన సాయిరెడ్డి సోషల్ మీడియాలో నిత్యం ఆమెపై పోస్టులు పెడుతున్నారు.

పురందేశ్వరి సుప్రీంకోర్టు సీజేఐకి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి, ఏపీ ఎంపీ విజయసాయిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని లేఖ రాశారు. వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పేర్కొన్న ఆమె, పదేళ్లుగా బెయిల్ పై కొనసాగుతూ, సిబిఐ, ఈడీ కేసుల విషయంలో విజయసాయి షరతులు ఉల్లంఘిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు.

ఇక అప్పటినుంచి మరింత తీవ్ర విమర్శలు చేస్తున్న విజయసాయిరెడ్డి తాజాగా మరోమారు ఎక్స్ వేదికగా పురందేశ్వరిపై విమర్శల వర్షం కురిపించారు. ఎవరికి బెయిల్ వచ్చినా సంతోషిస్తారు చిన్నమ్మా! కానీ కొందరి బెయిల్ మాత్రమే రద్దు చెయ్యమంటారు అంటూ పేర్కొన్న విజయ సాయిరెడ్డి, ఇంత ఆత్మవంచన అవసరమా పురందేశ్వరి గారూ? అని ప్రశ్నించారు.

తను దోచుకున్న దాంట్లో వాటా ఇచ్చే బావకి బెయిల్ వచ్చిందని ఆనందంలో తేలిపోతున్నారు అని ఆరోపించారు. అయ్యో! అలాంటిది ఏమీ లేదంటే...సుప్రీంకోర్టు CJI గారికి లేఖ రాయండి, బావ చంద్రబాబుకు బెయిల్ రద్దు చేయమని అంటూ టార్గెట్ చేశారు. అంతకుముందు పురందేశ్వరి గారి తాపత్రయమంతా బావ గారి మేలు కోసమే అని పేర్కొన్నారు విజయసాయిరెడ్డి.

అమూల్ డెయిరీకి ఆస్తులెలా అప్పగిస్తారు అని ప్రశ్నిస్తారన్నారు. అమూల్ వచ్చాకే పాలు లీటరు ధర వెన్న శాతాన్ని బట్టి రూ.10-20 వరకు పెరిగిందని, పాడి రైతులకు 33 నెలల్లో రూ.2,604 కోట్ల అదనపు లబ్ధి చేకూరిందని పేర్కొన్న ఆయన, పురందేశ్వరికి ఇవన్నీ పట్టవన్నారు. హెరిటేజ్ ఎక్కడ నష్టపోతుందో అని ఆందోళన చెందుతున్నారని విమర్శించారు.

### సామాజిక సాధికార యాత్ర పై పత్రికా సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం విశాఖపట్నం జిల్లా, దక్షిణ నియోజకవర్గ పరిధిలో డైమండ్ పార్క్ వద్ద ఉన్న మురళి ఫార్చ్యూన్ హెటల్లో ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి పర్యవేక్షణలో, స్థానిక శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో సామాజిక సాధికార యాత్రపై పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, మంత్రులు గుడివాడ అమర్నాథ్, వేణు గోపాల్, నగర మేయర్ హరికుమార్, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడారి ఆనంద్‌ను కలిసిన షిప్‌యార్డ్ ఐఎన్‌టియుసి సభ్యులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హిందుస్థాన్ షిప్ యార్డ్ గుర్తింపు యూనియన్‌కు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన హిందుస్థాన్ షిప్‌యార్డ్ స్టాఫ్ & వర్కర్స్ యూనియన్ (ఐ.ఎన్.టి.యు.సి) సభ్యులు బుధవారం వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆడారి ఆనంద్ కుమార్‌ని తన క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన యూనియన్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. సంస్థ అభివృద్ధికి, ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పి.ఎస్.ఆర్.మూర్తి, అధ్యక్షులు పి.జె.సిహెచ్ బోసు, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్, బోగవల్లి నాగభూషణం, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# 14వార్డులో నూతన సచివాలయం భవనం ప్రారంభం - నూతన సామాజిక భవనం నిర్మాణానికి శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వ వార్డు నరసింహనగర్-1 వద్ద 35లక్షల 32వేలు రూపాయల వ్యయంతో సచివాలయం నూతన భవనం ప్రారంభోత్సవం మరియు 20లక్షల రూపాయల వ్యయంతో సచివాలయంపైన అదనపు అంతస్తు నూతన సామాజిక భవనం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం 14వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ హరివెంకట కుమారి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, డిప్యూటీ మేయర్, పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, కార్పొరేటర్లు వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కె.వి బాబా, పార్టీ మండల అధ్యక్షులు జి.వి రమణి, కృష్ణారావు మాస్టర్, ఈఈ రత్నాకర్ రెడ్డి, డీఈ శ్రీనివాస్, ఏఈ శ్రీనివాస్, డైరెక్టర్ రాయుడు శ్రీనివాసరావు, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్ రెడ్డి, 14వార్డు నాయకులు బల్లా శ్రీనివాసరావు, లంకా భాస్కరరావు, టిఎస్ఎన్ మూర్తి, చొక్కాకుల రామ క్రిష్ణ, కోడూరి సుశీల, కోడూరు సత్యనారాయణ, నాని, సతీష్, ఈశ్వరరావు, అప్పారావు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సత్తయ్య జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సూరాడ సత్తయ్య జ్ఞాపకార్థం వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు తండ్రి సత్తియ్య జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు, నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివేకానంద సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్, కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పి.వి.రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అద్విరాట్ అప్పలాచార్య బృందం, కూటమి సభ్యులు సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ 'మా తండ్రిగారు కీర్తిశేషులు సూరాడ సత్తయ్య జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది, కూటమి సభ్యులకు భోజనాలు, వస్త్రదానం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింద'ని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పారావు కుటుంబ సభ్యులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం దోసలపాడు అగ్రహారం గ్రామానికి చెందిన నిరుపేద దళితులు, యాదవులు గత 25,30 సంవత్సరాల నుండి ప్రభుత్వం భూములలో తప్పులు, డొంకలు నరికి వేల రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి జీడి, మామిడి తోటలు వేసుకుని వచ్చిన ఫలసాయంతో కుటుంబాలను పోషించుకుంటున్నారు. అయితే ఈ భూములకు పట్టాలు లేక ప్రభుత్వం నుండి వస్తున్న ఎటువంటి సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారు.

కావున పేదల యొక్క పరిస్థితి అర్థం చేసుకుని పేదలు సాగు చేస్తున్న భూములను వెంటనే సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని, పేదలను ఆదుకోవాలని, పేదలు సాగు చేస్తున్న భూములను పరిశీలించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్‌లు కోరారు ఈ కార్యక్రమంలో రైతులు పి.రమణ, ఎం.కళ్యాణం కె.ఎతిమాని, జి.అప్పారావు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## 'జగనన్నకి చెబుదాం'కి 91 వినతులు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మొత్తం 91 వినతులు వచ్చాయి. వీటిని జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్ రాజ్‌లు నేరుగా కార్యక్రమానికి హాజరై స్వీకరించారు. అనంతరం శాఖల వారీగా వాటిని విభజించి, సదరు శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. ఇందులో రెవెన్యూకి సంబంధించి 56వినతులు, రెవెన్యూయేతర వినతులు 35 వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎ.జి.చిన్నికృష్ణ, డి ఎల్ డి ఓ మంజులవాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు, ఎంపీడీవో అప్పలనాయుడు తహసీల్దార్ ఎస్.రాణీ అమ్మాజీ, మండల ప్రత్యేక అధికారి, చాముండేశ్వరినాథ్, ఎంపీపీ బోదెపు గోవింద్, ఈవోపీఆర్డీ దీపిక తదితరులు పాల్గొన్నారు.

## 'ఉత్తమ పర్యాటక గ్రామం'కు దరఖాస్తులు ఆహ్వానం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పర్యాటక రంగంలో ఉత్తమ పర్యాటక గ్రామాలు-2024 ఎంపికకు పర్యాటక మంత్రిత్వ శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి డాక్టర్ ఏ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ, బాధ్యతాయుత, కళాకృత ఖండాల, కమ్యూనిటీ ఆధారిత, ఆరోగ్య రంగాలకు సంబంధించిన విశిష్టతలు కలిగిన గ్రామాలు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తులను www.rural.tourism.gov.in. వెబ్‌సైట్‌లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉత్తమ పర్యాటక గ్రామం కేటగిరీలకు ఎంపికైన గ్రామాలకు రాష్ట్ర జాతీయ స్థాయిలో పురస్కారాలు అందించబడతాయని చెప్పారు. మరిన్ని వివరాలకు 8009414743, 8985754583 ఫోన్ నంబర్లకు సంప్రదించాలన్నారు.

## జర్నలిస్ట్ హౌస్ సైటల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్ నవంబర్ 23న తెరవబడుతుంది



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** జర్నలిస్ట్ హౌస్ సైట్‌ల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం నవంబర్ 23, 2023న వెబ్‌సైట్ ప్రారంభించబడుతుందని కమిషనర్, I&PR మరియు ఎక్స్-అఫీషియో సెక్రటరీ తుమ్మ విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇంటి స్థలాలను కోరుకునే జర్నలిస్టులు తమ ఆన్‌లైన్ దరఖాస్తును తప్పనిసరిగా సమర్పించాలని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం I&PR వెబ్‌సైట్ తెరిచిన తేదీ నుండి 45 రోజులలోపు సంబంధిత వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ 6 జనవరి, 2024 అని తెలిపారు. జర్నలిస్టుల గృహ అవసరాలను పరిష్కరించడానికి ఒక ముఖ్యమైన చర్యగా, ప్రభుత్వం జర్నలిస్ట్ హౌసింగ్ స్కీమ్‌ను ప్రారంభించిందని మరియు G.O Ms. No 535, రెవెన్యూ (భూములు. 1) శాఖ, తేదీ: 11.11.2023న జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు.

ఈ పథకం 60% ప్రభుత్వ సహకారంతో ఖర్చు-భాగస్వామ్య నిష్పత్తితో రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన ప్రతి గుర్తింపు పొందిన జర్నలిస్టుకు 3 సెంట్ల చొప్పున సరసమైన ఇంటి స్థలాలను అందిస్తుంది మరియు 40% పాత్రికేయుల సహకారం ఉంటుందని చెప్పారు. సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ప్రభుత్వ నిబద్ధతను ఈ పథకం ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత, వారి వివరాలు ప్రాథమికంగా అక్రిడిటేషన్, అతని/ఆమె పని అనుభవం మొదలైనవాటి కోసం ధృవీకరించబడతాయని మరియు అర్హత ఉన్నట్లయితే, వారి దరఖాస్తులు జిల్లాలకు పంపబడతాయని ఆయన తెలియజేశారు. జిల్లా స్థాయి కమిటీలు నిబంధనల ప్రకారం జర్నలిస్ట్‌ల అర్హతను నిర్ధారిస్తాయి మరియు జిల్లాలో ఇంటి స్థలాల కేటాయింపునకు అనువైన భూమిని కూడా గుర్తిస్తాయని చెప్పారు. ఈమేరకు జిల్లా కలెక్టర్లకు లేఖ రాశామని తెలిపారు.

భూముల గుర్తింపును ప్రారంభించేందుకు వీలుగా వారంలోగా జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలి. గుర్తింపు పొందిన జర్నలిస్టులందరూ ఈ పథకానికి నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని, జర్నలిస్టులు సమాజానికి చేస్తున్న విశేషమైన సేవలను గుర్తించడంలో ప్రభుత్వం చూపుతున్న చొరవను సక్రమంగా వినియోగించుకోవాలని విజయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## జీవ వైవిధ్యాన్ని పెంపొందించాలి



**వేపాడ/విజయనగరం):** జీవ వైవిధ్యాన్ని పెంపొందించడం ద్వారా భూసారాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కోరారు. ఎస్ఏబిఏఎల్ ప్రాజెక్టులో భాగంగా, జీవ వైవిధ్యభరిత వ్యవసాయ విధానాలు మరియు సుస్థిర భూ వనరుల యాజమాన్య కార్యక్రమం గురించి సంబంధిత అధికారులు, రైతులతో మోడల్ మండలంలోని కెజి పూడి గ్రామంలో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ, కెజి పూడి పంచాయితీ పరిధిలోని 9 గ్రామాల్లో సుమారు 1700 హెక్టార్లలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. జీవ వైవిధ్యాన్ని పెంపొందించడం, క్షీణిస్తున్న భూములను పునరుద్ధరించడం, ప్రకృతి వ్యవసాయ రైతులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం లక్ష్యాలని తెలిపారు. వ్యక్తిగత భూములు, ఉమ్మడి భూములతో పాటు అటవీభూముల్లో కూడా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామని చెప్పారు.

సుస్థిర వ్యవసాయ కేంద్రం ద్వారా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు, తమ ఉత్పత్తులకు ఆర్గానిక సర్టిఫికేషన్ చేయించి, ఎక్కువ ధరకు విక్రయించుకొనేందుకు అవకాశాన్ని కల్పించాలని జెసి సూచించారు. ఆర్‌వైఎస్ఎస్ డిపిఎం ఎ.ఆనందరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ వెంకటరావు, సిఎస్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25 నుండి డిసెంబర్ 5 వరకు ఇంటింటికీ బి.ఎల్.ఓ లు



**విజయనగరం:** ఓటర్ల జాబితా సవరణ కోసం ఈ నెల 25 నుండి డిసెంబర్ 5 వరకు బి.ఎల్.ఓ లు ఇంటింటికీ వెళ్లి మరోసారి తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అధికారులను సూచించారు. రాజకీయ పక్షాల విజ్ఞప్తి మేరకు మరణించిన వారి ఓట్లను తొలగించడానికి, పొరపాటున తొలగించిన వారిని చేర్పించడానికి బి.ఎల్.ఓ లు ఇంటింటికీ వెళ్ళాలని తెలిపారు. బుధవారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలెక్టర్ సమ్మరీ రివిజన్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 2,3 తేదీలలో బూత్ స్థాయిలో స్పెషల్ కాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు బి.ఎల్.ఓ లు బూత్ వద్ద ఉంటారని, బి.ఎల్.ఎ లు వెళ్లి జాబితాలను సరి చూసుకోవాలని తెలిపారు.

ఈ నెల 15 నుండి 21 వరకు వారం రోజుల్లో ఫారం 6లు చేర్పుల కోసం 3158, ఫారం 7లు తొలగింపుల కోసం 2861, ఫారం 8లు కరెక్షన్ కోసం 3879 మొత్తం 9898 దరఖాస్తులు అందాయని తెలిపారు. జంక్ క్యారెక్టర్‌లు 4047 ఉండేవని, అవి 778కు తగ్గాయని తెలిపారు. 18, 19 ఏళ్ళ వయసుగల ఓటర్లు తక్కువ సంఖ్యలో ఉన్నందున 17 ఏళ్ళు నిండిన వారందరినీ ఓటర్లు గా చేర్పించేందుకు అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్‌తో వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడడం జరిగిందని తెలికిపారు. వారి నుండి స్పందన బాగుందని, ఈ నెలాఖరు వరకు గడువు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ.పి రేషియో, జెండర్ రేషియోల పై కూడా దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. ఓటర్లకు 1 లక్ష 3 వేల ఎపిక్ కార్డులను జేనేరేట్ చేయడం జరిగిందని, ఇప్పటికే 25 వేల వరకు డిస్పాచ్ చేసామని తెలిపారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ అనిత, ఈ.ఆర్.ఓలు వెంకటేశ్వర రావు, దొర, సుధారాణి, నూకరాజు, వై.సి.పి నుండి రొంగలి పోతన్న, టి.డి.పికి చెందిన కిమిడి నాగార్జున, ఆప్ పార్టీ నుండి దయానిధి, బి.జే.పి నుండి రాజేష్ వర్మ, బి.ఎస్.పి నుండి సోములు తదితరులు పాల్గొన్నారు.

## సిఐ గఫూర్,ఎస్సై సన్నిబాబులను అభినందించిన డీఎస్పీ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలంలో పులపర్తి గ్రామానికి చెందిన తాడేలా కొండలరావు హత్యకు సంబంధించి రూరల్ పోలీసు స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 236/2023తో నమోదైన కేసును యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ కె గఫూర్, రూరల్ ఎస్సై కె.సన్నిబాబులు అతి చాకచక్యంగా వ్యవహరించి, ముద్దాయిలను విచారించి రిమాండ్‌కు తరలించినందుకు పరవాడ డీఎస్పీ కె.వి.సత్య నారాయణ వారిద్దరిని అభినందిస్తూ, ఈ కేసుని ఎస్.పి.కి కూడా తెలియపరచి రివార్డుకి ప్రపోజ్ చేస్తామని బుధవారం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఇలాంటి సందర్భాల ద్వారా ప్రజలకు పోలీసింగ్, పోలీసులపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎస్.కె.గఫూర్, రూరల్ ఎస్సై కె.సన్నిబాబు, పట్టణ ఎస్సై కె.పాపినాయుడు పాల్గొన్నారు.

## సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించాలి



**వేపాడ/విజయనగరం:** అర్జీదారులు శతశాతం సంతృప్తి చెందేలా వినతులను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి 82 వినతులు అందాయి. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయి. వచ్చిన అర్జీలను కలెక్టర్ పరిశీలించి, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, మండల ప్రత్యేకాధికారి పిఎన్‌వి లక్ష్మీనారాయణ, వివిధ శాఖల అధికారులు, ఎంపిడిఓ పివిఎన్ పట్నాయక్, తాశిల్దార్ ప్రసన్నకుమార్, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బిసివై నాయకుల ఆర్థిక సహాయం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన సంఘటనకు భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పిలుపుమేరకు ఉత్తరాంధ్ర బీసీవై నాయకులు మరియు కార్యకర్తలు అందరూ కలిసి పార్టీ తరఫునుంచి ఘోర అగ్ని ప్రమాదానికి గురై నష్టపోయిన బాధితులకు ఒక్కొక్క బోటుకి పదివేల రూపాయల తక్షణ ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. వీరంతా ఫిషింగ్ హార్బర్‌కు చేరుకుని బాధితులను పరామర్శించి వారికి భారత చైతన్య యువజన పార్టీ తరఫున పదివేల రూపాయలు అందించి, అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## మహిళా కార్మికులు పనిచేసే చోట మౌలిక వసతులు తప్పనిసరి : డా॥ కృతికా శుక్లా



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో మహిళా కార్మికులు పనిచేసే అన్ని పారిశ్రామిక యూనిట్లలో వాష్‌రూమ్లు, చైల్డ్ ఫీడింగ్, చైల్డ్ కేర్‌రూమ్‌లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా ఆదేశించారు.

బుధవారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముందుగా సింగిల్ డెస్క్ విధానం క్రింద పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల ద్వారా అనుమతుల కోరుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి అందిన ధరఖాస్తుల పరిష్కార ప్రగతిని ఆమె అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడచిన త్రైమాస కాలంలో జిల్లాలో వివిధ అనుమతుల కొరకు మొత్తం 221 ధరఖాస్తులు అందగా వీటిలో 188 ధరఖాస్తులను పరిష్కరించారని, 8 ధరఖాస్తిలను తిరస్కరించగా మిగిలినవి పరిశీలనలో ఉన్నయన్నారు. పరిశీలనలో ఉన్న వాటన్నిటినీ నిర్థిష్ట గడువులోపు పరిష్కరించాలని, ఈజ్ ఆఫ్ డూయింగ్ రాంకింగ్‌లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని అధికారులను కోరారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ యూనిట్ల స్థాపనను ప్రోత్సహిస్తూ 10 మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు, 2 సర్వీస్ యూనిట్లకు వెరసి 12 పరిశ్రమలకు పెట్టుబడి, విద్యుత్, పన్నులు, స్టాంపు డ్యూటీ, వడ్డీ రాయితీల క్రింద 48 లక్షలు 43 వేలు మొత్తాన్ని ప్రోత్సాహకాలుగా అందించామని, ఇందులో భాగంగా నలుగురు ఎస్సి, ఎస్టి పారిశ్రామిక వేత్తలకు లబ్ధి కల్పించామని తెలిపారు. పియంఈజిపి పథకం క్రింద జిల్లాలోని యువతకు ఈ సంవత్సరం ఇప్పటి వరకూ డిఐసి, కెవిఐబి, కేవిఐసి విభాగాల ద్వారా 206 ఉపాధి యూనిట్లు మంజూరు చేయగా, గ్రౌండింగ్ పూర్తయిన 130 యూనిట్లకు సుమారు 7 కోట్లు మార్జిన్ మనీ అందించడం జరిగిందన్నారు. జిల్లాలో ఏర్పాటైన పరిశ్రమలు కాలుష్య నివారణ ఏర్పాట్లను, చర్యలను తప్పని సరిగా పాటించేలా పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సామర్లకోట కెనాల్ లోనికి ట్రీట్మెంట్ చేయకుండా పారిశ్రామిక వ్యర్థాలను వదులుతున్న సంస్థలు, పెద్దాపురంలో గాలిలోకి ధూళిని వదులుతున్న పరిశ్రమలకు నోటీసులు జారీ చేసి, కాలుష్య నియంత్రణ ప్రామాణాలు పాటించని సంస్థలపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం మహిళలు పనిచేస్తున్న పరిశ్రమలలో వాష్‌రూమ్ లు, చైల్డ్ ఫీడింగ్, చైల్డ్ కేర్‌రూమ్‌లు తప్పనిగా ఉండాలని, జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో ఈ సదుపాయాలు కల్పించి, ఫోటోలతో నివేదికను సమర్పించాలని ఫ్యాక్టరీస్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే మహిళా కార్మికుల పట్ల అనుచిత పోకడల నివారణకు అన్ని యూనిట్లలో ప్రత్యేక రక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం టి.మురళి, ఏడీ కె.కృష్ణారావు, ఎల్డీఎం సీహెచ్‌ఎస్వీ ప్రసాద్, డీపీవో కె. భారతి సౌజన్య, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి.రాధాకృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ ఎన్.సందీప్, ఏపీఐఐసీ జెడ్ఎం ఎం.మురళీమోహన్, ట్రాన్స్పోర్టు అధికారి పీపీ సాయి ప్రసాద్, గ్రౌండ్ వాటర్ డీడీ పి.రాధాకృష్ణ, జౌళి శాఖ ఏడీ కె.పెద్దిరాజు, కాకినాడ ఛాంబర్ కామర్స్ డైరెక్టర్ పీవీ.రావు, కాకినాడ పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధి ఎన్. వెంకట్ హాజరయ్యారు.

# యువత ఆలోచనలు దేశ ఆర్థిక ప్రగతికి చోదకంగా నిలవాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యువత ఆలోచనలు దేశ ఆర్థిక ప్రగతికి, పురోభివృద్ధికి చోదకశక్తిగా నిలవాలని మిజోరాం రాష్ట్ర గవర్నర్ కె.హరిబాబు అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వై.వి.ఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఎండోమెంట్ లెక్చర్‌లో ఆయన 'విద్యార్థి యువజన ఉద్యమాలు- దేశ ప్రగతిలో యువతకు అవకాశాలు' అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1965 తరువాత జరిగిన వివిధ విద్యార్థి ఉద్యమాలను ఆయన ప్రస్తావించారు. హిందీ భాషకు వ్యతిరేకంగా తమిళనాడులో జరిగిన విద్యార్థి ఉద్యమం, విశాఖ ఉక్కుసాధన ఉద్యమంలో విద్యార్థుల భూమిక, 1969లో జరిగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, 1972లో ముల్కి నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం, జై ఆంధ్ర ఉద్యమం, 1974లో జయప్రకాష్ నారాయణ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉద్యమం, 1975 నాటి ఎమర్జన్సీ పరిస్థితులు, 1979లో అస్సాంలో ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్ ఉద్యమం వంటివి వివరించారు. విద్యార్థి ఉద్యమాలు భవిష్యత్తులో అనేకమందిని జాతీయ నాయకులుగా తీర్చిదిద్దాయన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, తాను ఏయూ నుంచి నాయకులుగా ఎదిగిన విధానం తెలియజేశారు.

ప్రపంచ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో 5 స్థానంలో నిలుస్తున్న భారత్‌ని 3వ స్థానంలో నిలపాలని ప్రధాని నరేంద్రమోదీ ఆశిస్తున్నారని, దీనిలో ముఖ్య భూమికను యువత పోషించాలని సూచించారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇటీవల 116 పేటెంట్‌లు దాఖలు చేసినట్లు తాను తెలుసుకున్నానని, విద్యార్థులు విద్యార్జనలో చురుకుగా ఉన్నారు అనడానికి ఇది తార్కాణమన్నారు. యువత ఆలోచనలకు రూపం ఇచ్చే వేదికగా ఆ హబ్ నిలవడం గర్వకారణమన్నారు. ఇటీవల ఏయూ సాధించిన ఘనత తనకు అమితమైన సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని సభాముఖంగా అభినందిస్తున్నానన్నారు. ఏయూలో అడుగిడటం ఒక అదృష్టంగా తాను భావిస్తానన్నారు. నూతన విద్యావిధానాన్ని ఏయూలో అమలు చేస్తున్న విషయం సంతోషదాయకమన్నారు. ప్రతీ సాంకేతిక విద్య సంస్థ ఒక నైపుణ్య కేంద్రంగా మారాలని సూచించారు. ఏయూ నుంచి యూనీకాన్‌లు ఉద్భవించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

సౌరవిద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచడం, రక్షణ రంగాలకు అవసరమైన ఉత్పత్తుల తయారీ వంటి రంగాలలో యువత అడుగిడాలన్నారు. ప్రభత్వ విధానాలను తెలుసుకుంటూ తదనుగుణంగా పనిచేయడం అవసరమన్నారు.

ఏయూ గౌరవ ఆచార్యులు, పూర్వ రాజ్యసభ సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ చదువుకున్నవారు రాజకీయాలలోనికి రావాలన్నారు. ఏయూకి రావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. రాజ్యసభ సభ్యునిగా తన పదవీకాలం ముగిసిన వెంటనే ఏయూలో తిరిగి పాఠం చెప్పడం జరిగిందని తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. దేశం గర్వించే ప్రముఖ తత్వవేత్తలు సర్వేపల్లి రాధాకృష్ణన్, కె.సచ్చిదానందమూర్తిలు ఏయూలో సేవలు అందించారని గుర్తుచేసారు. ఏయూలో చదువుకుని ఉపరాష్ట్రపతిగా ఎం.వెంకయ్య నాయుడు, పార్లమెంట్ స్పీకర్‌గా జి.ఎం.సి బాలయోగి, కేంద్ర మంత్రిగా పల్లంరాజు వంటివారు ఎందరో ఎదిగారన్నారు. యువత దేశంకోసం పనిచేయాలని కోరారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ దేశంలో అత్యుత్తమ విశ్వవిద్యాలయంగా ఏయూ నిలచిందన్నారు. నూతన విద్యా విధానాన్ని ఏయూలో పూర్తిస్థాయిలో అమలు చేసామని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జిఈఆర్)ని 2029 నాటికి 50 శాతానికి పెంచాలని నిర్దేశించారని, దీనికి అనుగుణంగా అవసరమైన పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న వసతి దీవెన, జగనన్న విదేశీ విద్యాదీవెన వంటి పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేస్తున్నారన్నారు. ఇంటర్న్‌షిప్‌లు అందిస్తూ, స్టార్టప్ కల్చర్‌ని పూర్తిస్థాయిలో ప్రోత్సహిస్తున్న విధానం వివరించారు. రోల్ మోడల్ విశ్వవిద్యాలయంగా ఏయూ నిలుస్తున్న విధానం, ఏయూ ఆ - హబ్ ప్రగతిని వివరించారు.

కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభూషణ రావు, ఎస్.కె భట్టి, టి.శోభశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ తరపున గవర్నర్ కె.హరిబాబును సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.

**ఏయూ ఆ హబ్ సందర్శన...**

ఏయూలో అంకుర సంస్థలను ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసిన ఆ - హబ్‌ని గవర్నర్ హరిబాబు సందర్శించారు. అక్కడ ఏర్పాటైన సంస్థల వివరాలు తెలుసుకుని, నిర్వాహకులతో మాట్లాడారు. యువతను ప్రోత్సహిస్తూ పనిచేస్తున్న విధానం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

# 'ప్రగతి బాటలో ఆంధ్రప్రదేశ్' సంక్షేమ సారధి సీ.యం జగన్ : తిప్పల నాగిరెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం 87 వార్డు కళింగ వీధి సచివాలయం పరిధిలో, వార్డు ఇన్‌చార్జ్ కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని, పార్టీ జెండాని ఆవిష్కరించారు.

గత నాలుగున్నరేళ్ల వై.యస్.ఆర్.సీ.పీ పాలనలో, కళింగ వీధి సచివాలయం పరిధిలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని సూచించే డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు.

సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని, అందుకే ప్రజలందరూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌కి జగనే ముఖ్య మంత్రిగా రావాలని కోరుకొంటున్నారని అన్నారు.

పార్టీ నాయకులు, సచివాలయం కన్వీనర్స్, వాలంటీర్లు, గృహసారధులు ఇంటింటికి తిరుగుతూ, వై.యస్.ఆర్.సీ.పీ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని వివరించే బుక్-లెట్లు, కరపత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జె. సీ. యస్ క్లస్టర్ ఇన్‌చార్జ్ వాడపల్లి రామచంద్ర రాజు, గాజువాక క్లస్టర్-4, మండల అధ్యక్షులు బొడ్డ గోవింద్, ప్రగడ వెనుబాబు, కోమటి రమాదేవి, వంద్రాసి సన్యాసిరావు, సచివాలయం కన్వీనర్స్ దుగ్గపు దానప్పలు, జెర్రి పోతుల ఈశ్వ రావు, ఆడారి శ్రీను, బొండా గోవింద రాజు, చొప్ప దేవమ్మ, కాంద్రేగుల రమణ, గాలి రమణమ్మ, గాలి రాజు, వర్రె రాజు, కర్ణం లక్ష్మీ, కాంద్రేగుల కనకలక్ష్మి, పాలిశెట్టి శ్రీనివాస్, బొడ్డ సూరిబాబు, దాకా కృష్ణ, ప్రగడ గోవింద రాజు, ప్రగడ శ్రీనివాస్, వియ్యపు నానీ, చట్టి రాము, సొక్కర రమణ, కుందారపు అప్పారావు, గోలగాని లక్ష్మణ్, బాబురావు, రమేష్ జకారియస్, సుందరమూర్తి, కోన సోమి నాయుడు, చేకూరి హరీష్ వర్మ, వియ్యపు భాస్కర్, చట్టి లక్ష్మణ్, కంచర్ల గోవిందరావు, పసుపులేటి రంగారావు, కాంద్రేగుల మనోహర్, వాలంటీర్లు, గృహ సారధులు, పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపమాక వెంకన్న కు ప్రత్యేక పూజలు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం తెల్లవారుజామున నాలుగు గంటలకు ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు చెప్పారు.

అనంతరం కొండపైన దిగువున గల ఆలయాలలోనూ రాత్రి ఏడున్నర గంటల వరకు భక్తులందరికీ దర్శన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. వివిధ ప్రాంతంల నుండి భక్తులు వస్తారని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు.

# విశాఖ కైలాసగిరి కొండ దిగువన తవ్వకాలపై హైకోర్టు స్టే




**అమరావతి:** విశాఖ కైలాసగిరి కొండ దిగువన తవ్వకాలపై ఏపీ హైకోర్టు స్టే అదేశాలు ఇచ్చింది. తెన్నేటి పార్క్ పార్కింగ్ కోసం కొండను తవ్వుతున్నట్టు దాఖలైన పిటిషన్‌పై బుధవారం ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. నిబంధనలకు విరుద్ధంగా కొండను తవ్వి పార్క్ కోసం నిర్మాణం చేపట్టారని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం అక్రమ నిర్మాణాలు చేపడుతోందని పిటిషనర్ తరపు న్యాయవాది కేఎస్ మూర్తి కోర్టుకు తెలిపారు. దీనిపై కౌంటరు దాఖలు చేయాలని విశాఖ మున్సిపల్ అధికారులకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. అప్పటి వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ సహా ఏపీలోని మూడు డిస్కమ్‌ల ఎండీలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వ్యవసాయ విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే కాంట్రాక్టులో అవకతవకలు జరిగాయని ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఆధారంగా కోర్టు నోటీసులు ఇచ్చింది. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపి, అధికారులకు నోటీసులు జారీ చేసింది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో అధిక ధరలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేశారని కోర్టుకు పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించడం లేదని, మీటర్ల ఏర్పాటుపై స్టే విధించాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోరారు. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వం తరపు న్యాయవాదికి హైకోర్టు సూచించింది. తదుపరి విచారణను హైకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.















VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676